



Truth of News

RNI NO : APTEL/25/A0239

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్



IRS PUBLICATIONS
irspublications12@gmail.com



సంపుటి: 01 | చిత్తూరు | సంచిక : 169 | శనివారం 06 డిసెంబర్ 2025 | పేజీలు : 8 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi


# ఒత్తిళ్లున్నా ఆగదు

- ధన సరఫరా కొనసాగిస్తాం
- వాణిజ్య చెల్లింపులకు ఇరు దేశాల కరెన్సీ
- సంయుక్త పత్రికా సమావేశంలో పుతిన్
- ఉగ్రవాదంపై ఉమ్మడి పోరు : మోడీ



**న్యూఢిల్లీ - సూర్య వాస్తవం, డిసెంబర్ 05:**

అమెరికా వంటి దేశాల నుంచి ఒత్తిళ్లు ఎదురవుతున్నప్పటికీ భారత్ - రష్యా మధ్య ఇంధన సరఫరా కొనసాగుతుందని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ స్పష్టం చేశారు. భారత్‌లో పర్యటిస్తున్న పుతిన్‌తో ప్రధాని నరేంద్ర మోడీ శుక్రవారం హైదరాబాద్ హౌస్‌లో గంటకు పైగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఇరువురు నేతలు ఉక్రెయిన్‌లో పరిస్థితి పైన, ఆర్థిక, రాజకీయ,

- మిగతా 2లో..

## రాష్ట్ర అభివృద్ధిలో ఈ సదస్సు

# కీలక పాత్ర పోషిస్తుంది

- తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌పై సోనియా గాంధీ సందేశం
- కీలక ప్రాజెక్టులు, ప్రణాళికల్లో భాగస్వాములు కావాలనుకునే వారికి ఈ సదస్సు వేదిక అన్న సోనియా గాంధీ
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సోనియా గాంధీ అభినందనలు

2లో



## తెలంగాణ కోసం

# ఎవరినైనా కలుస్తా..

- అవసరమైతే ఢిల్లీతో కొట్లాడతా: రేవంత్ రెడ్డి
- రాష్ట్ర ప్రజలకు అండగా ఉంటానని రేవంత్ రెడ్డి హామీ
- ప్రజల ఆశీర్వాదం ఉంటే ఢిల్లీనైనా ఎదుర్కొంటానని వ్యాఖ్య
- నిధులు ఇవ్వకుంటే కొట్లాడుతానన్న రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ - సూర్య వాస్తవం, డిసెంబర్ 05**



తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం ఎవరినైనా కలుస్తానని, అవసరమైతే ఢిల్లీతోనైనా పోరాడతానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజలకు అండగా ఉంటానని స్పష్టం చేశారు. ప్రజల ఆశీర్వాదం ఉంటే ఢిల్లీనైనా ఎదుర్కొంటానని, నిధుల కోసం వెనుకాడేది లేదని తేల్చి చెప్పారు. ప్రధానమంత్రి, కేంద్ర మంత్రుల వద్దకు వెళ్లి నిధులు అడగడం, అనుమతులు కోరడం ముఖ్యమంత్రిగా తన బాధ్యత అని రేవంత్ రెడ్డి అన్నారు. ఈ విషయాల కోసం ఎంత దూరమైనా వెళ్లే ఓపిక, వయస్సు తనకు ఉన్నాయని, సమస్యను వివరించే పరిజ్ఞానం కూడా ఉందని ఆయన పేర్కొన్నారు.

## ప్రైవేట్ కంటే ప్రభుత్వ పాఠశాలలోని

# ఉపాధ్యాయులే బెస్ట్

- ప్రభుత్వ బడుల్లో 18 మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడు ఉన్నారని సీఎం చంద్రబాబువెల్లడి
- విదేశీ విద్య కోసం 'కలలకు రెక్కలు' పథకం కింద పావలా వడ్డీకే రుణాలు
- మూడేళ్లలో ఏపీ విద్యారంగాన్ని దేశంలోనే అగ్రస్థానంలో నిలుపుతామని హామీ
- విద్యార్థుల్లో నూతన ఆవిష్కరణలు ప్రోత్సహించేందుకు ఇన్నోవేటర్స్ సమ్మిట్



**హైదరాబాద్ - సూర్య వాస్తవం, డిసెంబర్ 05**

ప్రైవేట్ పాఠశాలలతో పోలిస్తే ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులపై ఉపాధ్యాయులు ఎక్కువ శ్రద్ధ చూపే అవకాశం ఉందని, ప్రభుత్వ టీచర్లే ఉత్తమమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ప్రభుత్వ బడుల్లో ఉపాధ్యాయ-విద్యార్థి నిష్పత్తి మెరుగ్గా ఉందని, ప్రతి 18 మంది విద్యార్థులకు ఒక టీచర్ అందుబాటులో ఉండగా, ప్రైవేట్ పాఠశాలల్లో 25 మందికి ఒకరే ఉన్నారని ఆయన గణాంకాలతో సహా వివరించారు. పార్వతీపురం మన్యం జిల్లా, భామినిలోని ఏపీ మోడల్ హైస్కూల్‌లో నిర్వహించిన "మెగా పేరెంట్ టీచర్ మీటింగ్-3.0" కార్యక్రమంలో పాల్గొన్న సీఎం, రాష్ట్ర విద్యా వ్యవస్థను పటిష్టం చేసేందుకు తీసుకుంటున్న చర్యలను వివరించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ, "గత ప్రభుత్వం ఉపాధ్యాయులను అవమానించింది, మద్యం షాపుల వద్ద డ్యూటీలు వేసింది. కానీ మా ప్రభుత్వం టీచర్లకు గౌరవం ఇస్తుంది. మెగా డీఎస్సీ ద్వారా వేలాది ఉపాధ్యాయులను నియమించాం. పారదర్శకంగా బదిలీలు చేపట్టాం. టీచర్లను గౌరవించే బాధ్యత మాది, పిల్లలను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులది," అని

- మిగతా 2లో..



గ్లోబల్ సమ్మిట్‌కు సీఎం చంద్రబాబును ఆహ్వానించిన తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి

సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

## మన దేశంలో

# హిందువులకే అవమానాలు

- డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆవేదన
- తిరుప్పరన్‌కుండ్రంలో కార్తీక దీపం వెలిగించడంలో అడ్డంకులు
- కోర్టులో గెలిచినా ఆచారాన్ని కోల్పోయామన్న పవన్
- హిందువులను చులకనగా చూస్తున్నారన్న ఆవేదన
- ఆలయాల నిర్వహణకు సనాతన ధర్మ రక్షా బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్
- కులం, ప్రాంతం పేరుతో విడిపోతే హిందూ ధర్మానికి నష్టమని వెల్లడి



**అమరావతి- సూర్య వాస్తవం, డిసెంబర్ 05**

భారతదేశంలో హిందువులు తమ మత విశ్వాసాలను ఆచరించేందుకు న్యాయ పోరాటాలు చేయాల్సి రావడం విచారకరమని ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తమిళనాడులోని తిరుప్పరన్‌కుండ్రం కొండపై కార్తీక దీపం వెలిగించే విషయంలో కోర్టు అనుమతి

- మిగతా 2లో..



# భారీ పెట్టుబడులే లక్ష్యం

- మరోసారి విదేశీ పర్యటనకు మంత్రి నారా లోకేశ్...
- రాష్ట్రానికి పెట్టుబడుల కోసం విదేశీ పర్యటన
- డిసెంబర్ 6 నుంచి 10 వరకు అమెరికా, కెనడాలో టూర్
- పలు కంపెనీల ప్రతినిధులతో సమావేశం కానున్న లోకేశ్
- కూటమి ప్రభుత్వం వచ్చాక లోకేశ్ కు ఇది రెండో అమెరికా పర్యటన

**హైదరాబాద్ - సూర్య వాస్తవం, డిసెంబర్ 05**

ఆంధ్ర ప్రదేశ్‌కు మరిన్ని పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ మరోసారి విదేశీ పర్యటనకు సిద్ధమయ్యారు. డిసెంబర్ 6వ తేదీ నుంచి 10వ తేదీ వరకు ఐదు రోజుల పాటు ఆయన అమెరికా,

2లో

# ఒత్తిళ్లున్నా ఆగదు

(మొదటిపేజీ తరువాయి)

వ్యూహాత్మక రంగాలలో సహకారం పైన చర్చించారు. అనంతరం మోడీతో కలిసి సంయుక్త విలేకరుల సమావేశంలో పుతిన్ మాట్లాడారు. పశ్చిమ దేశాల ఒత్తిళ్ల కారణంగా రష్యా నుంచి చమురు దిగుమతులను భారత్ కొంతకాలంగా తగ్గించుకుంటున్నప్పటికీ సరఫరాలను పెంచేందుకు త్వరలో చర్యలు చేపడతామని ఆయన చెప్పారు. గత సంవత్సరం ద్వైపాక్షిక వాణిజ్యం రికార్డు స్థాయిలో 12 శాతం పెరిగిందని గుర్తు చేశారు. ఈ ఏడాది కూడా ఇదే పరిస్థితి కొనసాగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. భారత్‌తో వాణిజ్య సహకారంతోపాటు రక్షణ సహకారాన్ని కూడా మరింత పెంచుకుంటామని తెలిపారు. రెండు దేశాలు చెల్లింపుల కోసం తమ జాతీయ కరెన్సీలను ఉపయోగించుకుంటు న్నాయని, సుమారు 96 శాతం వాణిజ్య చెల్లింపులు జాతీయ కరెన్సీ (రూపీ-రూబుల్)ల్లో జరుగుతున్నాయని చెప్పారు. భవిష్యత్తులోనూ జాతీయ కరెన్సీల్లోనే వాణిజ్యాన్ని పెంపొందించేందుకు ఇరు దేశాలు అంగీకరించాయని ఇరువురు నేతలు తెలిపారు. 'భారత్‌లో అతి పెద్ద అణు విద్యుత్ ప్లాంటును నిర్మించడానికి ఒక ప్రధాన ప్రాజెక్టును చేపడుతున్నామని చెప్పారు. "ఆరు రియాక్టర్ యూనిట్లలో ఇప్పటికే రెండింటిని గ్రిడ్‌కు అనుసంధానించామని, ఈ ప్లాంటు పూర్తి సామర్థ్యంతో పనిచేస్తే భారత ఇంధన అవసరాలు తీరతాయి. పరిశ్రమలు, నివాస గృహాలకు చౌకగా విద్యుత్ లభిస్తుంది' అని పుతిన్ తెలిపారు. సైనిక సాంకేతిక రంగంలో రెండు దేశాలు సన్నిహిత సహకారాన్ని పెంచుకుంటున్నాయని ఇరు దేశాల నేతలు తెలిపారు. భారత సైనిక దళాల ఆధునీకరణకు గత అర్ధ శతాబ్ద కాలంగా రష్యా సహకరిస్తోందని అన్నారు. వచ్చే ఏడాది భారత్ బ్రిక్స్ సమావేశాలకు అధ్యక్షత వహించనుందని, భారతీయ స్నేహితులకు అన్ని రకాల సహాయ సహకారాలను అందిస్తామని అన్నారు. మోడీతో జరిపిన చర్చలు సంతృప్తిని కలిగించాయని పుతిన్ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు.

**ఉగ్రవాదంపై పోరులో కలిసి నడుస్తాం**

ఉగ్రవాదంపై పోరులో భారత్, రష్యా కలిసి నడుస్తాయని ప్రధాని మోడీ అన్నారు. శాంతి కోసం జరిపే ప్రయత్నాలకు భారత్ మద్దతు ఇస్తుందని స్పష్టం చేశారు. ఈ ప్రయత్నంలో తాము భుజం భుజం కలిపి నడుస్తామని చెప్పారు. ఇటీవల పహల్గాంలో జరిగిన దాడికి, గత సంవత్సరం రష్యా రాజధాని మాస్కోలోని క్రాకస్ సిటీ కాన్సర్ట్ హాలులో జరిగిన దాడికి మూల కారణం ఉగ్రవాదమేనని అన్నారు. మానవత్వ విలువలపై జరుగుతున్న ఈ ప్రత్యక్ష దాడులను ఎదుర్కొనేందుకు ఇరు దేశాలు ఏకమయ్యాయని అన్నారు. భారత్, రష్యా, అమెరికాతో పాటు జి-20, బ్రిక్స్ వేదికలు కూడా ఉగ్రవాదంపై పోరులో పరస్పరం సహకరించు కుంటున్నాయని మోడీ వివరించారు.

# రాష్ట్ర అభివృద్ధిలో ఈ సదస్సు కీలక పాత్రపోషిస్తుంది

**హైదరాబాద్ - సూర్య వాస్తవం, డిసెంబర్ 05**

తెలంగాణలో జరగనున్న రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌పై కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకురాలు సోనియా గాంధీ స్పందించారు. రాష్ట్ర అభివృద్ధిలో ఈ సమ్మిట్ కీలక పాత్ర పోషిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ గ్లోబల్ సమ్మిట్ విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ ఆమె సందేశం పంపించారు. రాష్ట్రాభివృద్ధికి సంబంధించిన కీలక ప్రాజెక్టులు, ప్రణాళికల్లో భాగస్వాములు కావాలనుకునే వారికి ఈ సదస్సు వేదికగా నిలుస్తుందని అన్నారు. అర్బన్, సెమీ అర్బన్, గ్రామీణ వ్యవసాయాభివృద్ధి ప్రాజెక్టులకు సమ ప్రాధాన్యం ఇచ్చేలా మూడంచెల వ్యూహంతో తెలంగాణ ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. తెలంగాణలోని మానవ, సహజ వనరులు, ప్రజల వ్యాపార, సాంకేతిక నైపుణ్యాలు, అంతర్జాతీయ ప్రతిభ అభివృద్ధికి ఈ సదస్సు మరింత తోడ్పడుతుందని అన్నారు. ఈ నెల 8, 9 తేదీల్లో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సదస్సును నిర్వహిస్తున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సోనియా గాంధీ అభినందనలు తెలియజేశారు. రాష్ట్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి చేస్తున్న కృషి విజయవంతం కావాలని ఆమె ఆకాంక్షించారు.

# భారీ పెట్టుబడులే లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి)

కెనడా దేశాల్లో పర్యటించనున్నారు. పారిశ్రామిక వేత్తలు, పెట్టుబడిదారులతో సమావేశమై రాష్ట్రంలో ఉన్న అవకాశాలను వివరించనున్నారు. పర్యటనలో భాగంగా డిసెంబర్ 6న లోకేశ్ అమెరికాలోని డల్లాస్‌లో జరిగే తెలుగు డయాస్పోరా సమావేశంలో పాల్గొంటారు. అనంతరం 8, 9 తేదీల్లో శాన్ ఫ్రాన్సిస్కో వేదికగా పలు దిగ్గజ కంపెనీల ప్రతినిధులతో భేటీ అవుతారు. 10వ తేదీన కెనడాలోని టొరంటోలో పర్యటించి అక్కడి పారిశ్రామికవేత్తలతో సమావేశం కానున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మంత్రి లోకేశ్ అమెరికాలో పర్యటించడం ఇది రెండోసారి. గత 18 నెలల కాలంలో పెట్టుబడుల సాధన కోసం లోకేశ్ అమెరికా, దావోస్, సింగపూర్, ఆస్ట్రేలియా వంటి దేశాల్లో విస్తృతంగా పర్యటించారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకున్న బ్రాండ్ ఇమేజ్, రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు ఉన్న అనుకూల వాతావరణాన్ని వివరించడంలో ఈ పర్యటనలు విజయం సాధించాయి. ఇటీవల విశాఖలో జరిగిన భాగస్వామ్య సదస్సు (పార్టనర్‌షిప్ సమ్మిట్)కు భారీగా పెట్టుబడులు తరలిరావడంలో ఈ పర్యటనలు కీలక పాత్ర పోషించాయని విశ్లేషకులు భావిస్తున్నారు. గతంలో లోకేశ్ అమెరికాలో పర్యటించడం ద్వారా గూగుల్ ను రాష్ట్రానికి రప్పించగలిగారు. ఈసారి కూడా లోకేశ్ భారీ పెట్టుబడులు సాధించుకువస్తారని కూటమి ప్రభుత్వం ధీమా వ్యక్తం చేస్తోంది.

# చదువే భవిష్యత్తుకు దారి చూపే శక్తి

**- మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం**



**నాయుడుపేట- సూర్యవాస్తవం, డిసెంబర్ 05:** విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేది చదువే అని మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం అభిప్రాయపడ్డారు. నాయుడుపేట జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల లో శుక్రవారం నిర్వహించిన మెగా పేరెంట్స్ మీటింగ్ 3.0 కార్యక్రమంలో ప్రధాన అతిథిగా పాల్గొని మాట్లాడుతూ, చదువు ద్వారా సాధించిన విజయమే కుటుంబానికి, పాఠశాలకు గౌరవం తెస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మార్గదర్శకత్వంలో సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ నియోజకవర్గ పాఠశాలల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని వివరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ రఫీ మాట్లాడుతూ విద్యార్థులు దురలవాట్లకు దూరంగా ఉండి క్రమశిక్షణతో చదివితేనే ఉన్నత ఫలితాలు సాధించగలరని సూచించారు. కార్యక్రమంలో పోలేరమ్మ ఆలయ కమిటీ చైర్మన్ నానబాల సుబ్బారావు, టిడిపి నాయకులు మైలారి రాజశేఖర్, అవధానం సుధీర్, శేషం ముని గోపి, ముత్యాలయ్య, నరోత్తం రెడ్డి, జీవీఆర్ నాయుడు, జువ్వలపాటి మస్తాన్, నాగరాజు, ఎస్ఎంసి చైర్మన్ చిన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ కంటే ప్రభుత్వ పాఠశాలలోని ఉపాధ్యాయులే బెస్ట్

(మొదటిపేజీ తరువాయి)

స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకోవాలని అందరూ కోరుకునే పరిస్థితిని తీసుకొస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

**'కలలకు రెక్కలు'.. విదేశీ విద్యకు భరోసా**

రాష్ట్రంలోని విద్యార్థులు ఉన్నత, విదేశీ విద్యకు దూరమవ్వకూడదనే లక్ష్యంతో 'కలలకు రెక్కలు' అనే సరికొత్త పథకాన్ని సీఎం చంద్రబాబు ప్రకటించారు. ఈ పథకం కింద విదేశాల్లో చదువుకోవాలనుకునే విద్యార్థులకు అయ్యే ఖర్చు మొత్తాన్ని పావలా వడ్డీకే రుణంగా అందిస్తామని హామీ ఇచ్చారు. ఉన్నత చదువుల కోసం విద్యార్థులు తమ ఆశయాలను చంపుకోవాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. మంత్రి నారా లోకేశ్ ఆధ్వర్యంలో రాబోయే మూడేళ్లలో ఆంధ్రప్రదేశ్ విద్యా విధానానికి దేశంలోనే ప్రథమ స్థానం దక్కేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా, విద్యాశాఖను సమర్థంగా నిర్వహిస్తున్నారంటూ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ను చంద్రబాబు అభినందించారు.

**ఆవిష్కరణలకు పెద్దపీట.. ఇన్నోవేటర్స్ సమ్మిట్**

విద్యార్థుల్లో సృజనాత్మకతను, నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు వచ్చే ఏడాది జనవరిలో "స్టూడెంట్స్ ఇన్నోవేటర్స్ పార్టనర్‌షిప్ సమ్మిట్" నిర్వహిస్తామని సీఎం ప్రకటించారు. ఏడో తరగతి నుంచే విద్యార్థులను వినూత్నంగా ఆలోచించేలా తీర్చిదిద్దుతామని, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో వారి ప్రతిభను గుర్తించి పారిశ్రామికవేత్తలతో సమావేశమయ్యే అవకాశం కల్పిస్తామని చెప్పారు. భామిని మోడల్ స్కూల్‌లోని ల్యాబ్స్‌ను పరిశీలించిన ఆయన, 'క్లిక్కర్ టూల్' ద్వారా విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని ఎప్పటికప్పుడు అంచనా వేసే విధానాన్ని ప్రశంసించారు. 'స్కై, మౌంటెన్, స్టీమ్'గా విద్యార్థులను వర్గీకరించి, వారి బలాబలాలకు అనుగుణంగా బోధన చేయడం మంచి ఫలితాలనిస్తుందన్నారు.

**విలువలతో కూడిన విద్య.. సంపూర్ణ వికాసం**

చదువుతో పాటు విద్యార్థుల్లో నైతిక విలువలను పెంపొందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం తెలిపారు. ఇందులో భాగంగానే చాగంటి కోటేశ్వరరావు ప్రవచనాలను విద్యార్థులకు అందిస్తున్నామని చెప్పారు. నాణ్యమైన మధ్యాహ్న భోజనం కోసం 'డొక్కా సీతమ్మ' పథకాన్ని, రాజకీయ రంగులు లేని స్టూడెంట్ కిట్లను అందిస్తున్నామని గుర్తుచేశారు.

శనివారం 'నో బ్యాగ్ డే' వంటి కార్యక్రమాలతో విద్యార్థులు కష్టంగా కాకుండా ఇష్టంగా చదువుకునే వాతావరణం కల్పిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్, స్థానిక ఎమ్మెల్యే, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. అనంతరం సీఎం, మంత్రి విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు.

# మన దేశంలో హిందువులకే అవమానాలు

(మొదటిపేజీ తరువాయి)

ఉన్నప్పటికీ, అధికారులు అడ్డుకోవడంపై ఆయన స్పందిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆలయాల వ్యవహారాలను భక్తులే పర్యవేక్షించేలా "సనాతన ధర్మ రక్షా బోర్డు"ను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ఆయన డిమాండ్ చేశారు. ఈ మేరకు ట్వీట్ చేశారు. "తిరుప్పరన్‌కుండ్రం, ఆరు సుబ్రహ్మణ్య క్షేత్రాలలో మొదటిది. అక్కడ కార్తీక మాసంలో కొండపై దీపాలు వెలిగించడం హిందువుల ప్రాచీన సంప్రదాయం. ఈ రోజు భారతదేశంలో హిందువులు తమ విశ్వాసాలను ఆచరించడానికి, సంప్రదాయాలను పాటించడానికి న్యాయస్థానాలను ఆశ్రయించాల్సి రావడం బాధాకరం, విచారకరం. ఒక నిర్ణయాత్మకమైన న్యాయపోరాటంలో గెలిచిన తర్వాత కూడా, భక్తులు తమ సొంత ఆస్తిపై ఒక చిన్న, శాంతియుతమైన ఆచారాన్ని కూడా పాటించ లేకపోతే, ఇక ఈ దేశంలో వారికి రాజ్యాంగ బద్ధమైన న్యాయం ఎక్కడ లభిస్తుంది? భారతదేశంలోని హిందువులందరూ ఒక కఠోర నిజాన్ని అర్థం చేసుకోవాలి. దీపం వెలిగించే హక్కు మనకే ఉందని చెన్నై హైకోర్టు మొదట సింగిల్ జడ్జి ద్వారా, ఆ తర్వాత ఉన్నత ధర్మాసనం ద్వారా ధృవీకరించింది. చట్టపరంగా మనం గెలిచాం. కానీ ఆచరణలో మాత్రం సర్దుకుపోవాల్సి వచ్చింది. మిమ్మల్ని మీరే ప్రశ్నించుకోండి. ఏ మతపరమైన పండుగనైనా ఒక వారం ఆలస్యంగా జరుపుకోగలరా? ఒక పవిత్రమైన రోజు వేడుకను వేరే సమయానికి మార్చగలరా? లేదు. ఎందుకంటే మత పరమైన సమయం, క్యాలెండర్ల పవిత్రత చర్చించలేనివి. అయినా సనాతన ధర్మానికి సంబం ధించిన ఆ పవిత్రమైన కార్తీక దీపపు క్షణం దొంగిలించబడింది. అది శాశ్వతంగా మాయమై పోయింది. ఎందుకంటే హిందువులను చులకనగా తీసుకుంటున్నారు. ప్రభుత్వాలు, అధికారులు, ఎన్జీవోలు, మేధావులమని చెప్పుకునే బృందాలు.. ఇలా ఎవరైనా సరే, నష్టాన్ని అంగీకరించి సర్దుకుపోయేది మాత్రం ప్రతిసారీ హిందువులే.

మనం హక్కును సాధించుకున్నాం, కానీ ఆచారాన్ని కోల్పోయాం. ఈ పునరావృత, వ్యవస్థాగత తిరస్కరణ కారణంగా, కేవలం కోర్టు విజయాలు మాత్రమే కాకుండా అంతకుమించి డిమాండ్ చేయాల్సిన సమయం వచ్చింది. భక్తులే తమ దేవాలయాలు, మతపరమైన వ్యవహారాలను చురుకుగా నిర్వహించే 'సనాతన ధర్మ రక్షా బోర్డు' మనకు అవసరం. హిందూ సంప్రదాయాలను, ఆచారాలను అపహాస్యం చేయడం కొన్ని సమూహాలకు పరిపాటిగా మారింది. ఇతర మతాల కార్యక్రమాల విషయంలో వారు అదే ధైర్యం చేయగలరా?

హిందువులకు ఆర్టికల్ 25 ప్రాథమిక హక్కు కాకుండా, ఐచ్ఛిక హక్కుగా మారిందా? ఒక పోలీస్ కమిషనర్ లేదా జిల్లా మేజిస్ట్రేట్ నిర్దిష్ట హైకోర్టు ఆదేశాలను ఏకపక్షంగా రద్దు చేయగలరా? చట్టబద్ధమైన భూమిలో దీపం వెలిగించడం 'హానిచేయని మతపరమైన చర్య' అని హైకోర్టు నిర్ధారించినప్పుడు, ఈ ఆచారం మత సామరస్యానికి ముప్పు అని ఎవరు, ఏ చట్టపరమైన యంత్రాంగం ద్వారా నిర్ణయిస్తారు? హిందూ మత సంస్థల శాఖ అధికారులు నిలకడగా హిందూ భక్తుల ప్రయోజనాలకు, ఆలయ సంప్రదాయాలకు వ్యతిరేకంగా ఎందుకు వ్యవహరిస్తున్నారు? వారెలా జవాబుదారీతనం నుంచి తప్పించుకుంటున్నారు? మతపరమైన సమస్యలు తలెత్తినప్పుడు అబ్రహామిక్ మతాలను (అరేబియా మూలాలున్న మతాలు) అనుసరించేవారిలో ఉన్న ఐక్యతా స్ఫూర్తిని, సంఘీభావాన్ని హిందువులు గమనించాలి. వారు తమ విశ్వాసం కోసం జాతి, ప్రాంతీయ, భాషా భేదాలను అధిగమిస్తారు.

హిందువులు కులం, ప్రాంతం, భాషా అడ్డంకులతో విడిపోయి ఉన్నంత కాలం, హిందూ మతం, దాని ఆచారాలపై అపహాస్యాలు, అవమానాలు కొనసాగుతూనే ఉంటాయి. మన దేశంలోని హిందువులు హిందూ ధర్మం (తమిళంలో ఆరం) స్ఫూర్తితో ఒక ఉమ్మడి కనీస కార్యక్రమం కింద ఏకం కాకపోతే, ఈ స్ఫూర్తి నశించిపోతుంది. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు, కామాఖ్య నుంచి ద్వారక వరకు ఉన్న ప్రతి హిందువు తమ సొంత గడ్డపై హిందువులు ఎదుర్కొంటున్న అవమానాలపై మేల్కొనే రోజు వస్తుందని నేను ఆశిస్తున్నాను" అంటూ పవన్ కల్యాణ్ తన ట్వీట్ లో పేర్కొన్నారు.

# చదువుకునే పిల్లల బంగారు భవిష్యత్తే ధ్యేయంగా మెగా పీటీఎం

**- మల్లూరు పాఠశాలలో లైబ్రరీ నిర్మాణానికి ఐదు లక్షలు మంజూరు చేసిన జిల్లా కలెక్టర్‌కు కృతజ్ఞతలు**

**- రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి - తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమన్వయంతో పిల్లలకు మంచి భవిష్యత్తు నిర్మాణం**

**- జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్**





**అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం, డిసెంబర్ 5:** చదువుకునే పిల్లల బంగారు భవిష్యతే ధ్యేయంగా మెగాపిటీఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, పండుగ వాతావరణంలో ఆత్మీయ సమావేశంలా, మధుర స్మృతిలా నిలిచిపోయేలా పేరెంట్స్ సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం చిన్నమండెం మండలం మల్లూరు లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పండుగ వాతావరణంలో మెగాపిటీఎం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థినిలు రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి పూలతో, కోలాటంతో స్వాగతం పలికారు. ముఖ్య అతిథి గా పాల్గొన్న రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్‌తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి చిన్నారుల ప్రార్ధనా గీతంతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, గౌరవ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దూరదృష్టితో రాష్ట్ర విద్యారంగంలో సమూల మార్పులు తీసుకొస్తున్నామని తెలిపారు. గ్రామీణ స్థాయి నుండి ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి విద్య అందించాలన్న లక్ష్యంతో మెగా పిటీఏం కార్యక్రమాన్ని వినూత్నంగా ప్రారంభించామని, దీని ద్వారా తల్లిదండ్రులు, గురువులు, విద్యార్థుల మధ్య బలమైన వంతెన ఏర్పడుతుందని పేర్కొన్నారు.

ఈ ప్రభుత్వానికి విద్యపై ఉన్న ప్రామాణికతను ప్రతిబింబిస్తూ రాష్ట్రంలోని పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరుతో నాణ్యతయుతమైన యూనిఫార్ములు, బూట్లు, పాఠ్యపుస్తకాలు పంపిణీ, ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్థాయికి తీసుకెళ్లే చర్యలు అమలు చేస్తున్నట్టు తెలిపారు. డొక్క సీతమ్మ పేరు మీద మధ్యాహ్న భోజన పథకాన్ని మరింత రుచిగా తయారు చేసి పిల్లలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోందని, కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయినప్పటి నుండి రాష్ట్రం లోని అన్ని పాఠశాలలో సన్న బియ్యం తో తయారు చేసిన భోజనాన్ని అందించడం జరుగుతోందనీ తెలియజేశారు. ఇంటికి దూరంగా ఉన్న పాఠశాలల్లో చదివే పిల్లలకు సంవత్సరానికి ?6,000 రవాణా భృతి కూడా మంజూరు చేసే కార్యక్రమానికి కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, ఒకే కుటుంబంలో ఎంత మంది పిల్లలు ఉంటే అంతమంది పిల్లలుకు రాజీపడకుండా తల్లికి వందనం క్రింద రూపా యలు15,000 చొప్పున తల్లుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందని, రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ప్రవేశ పెట్టిన స్త్రీ శక్తి పథకం వలన పాఠశాలలో విద్యార్థినులు ఉచిత బస్సు సౌకర్యం కూడా ఎంతో మేలుచేస్తోందని తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేస్తేనే విద్యార్థుల భవిష్యత్తు బలపడుతుందన్నారు. ప్రస్తుతం టెక్నాలజీ, మొబైల్ ఫోన్ల ప్రభావం వల్ల పిల్లలు తప్పుదోవ పట్టే అవకాశాలు ఎక్కువగా ఉన్నందున, ఇంటి నుంచి తల్లిదండ్రులు, పాఠశాల నుంచి ఉపాధ్యాయులు ఒకేసారి పర్యవేక్షణ చేస్తేనే విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించగలరని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకొని, నిరంతరంగా పేరెంట్స్-టీచర్స్ మీటింగ్‌లు నిర్వహిస్తూ పాఠశాలల్లో నేర్పిస్తున్న విషయాలు, విద్యార్థుల ఆవర్తన మరియు అభ్యాస స్థాయిలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు.

జిల్లాలో అమలు చేస్తున్న "మై స్కూల్ - మై ప్రైడ్" కార్యక్రమం ద్వారా గెజిటెడ్ అధికారులు స్కూల్‌లను దత్తత తీసుకుని, 9వ-10వ తరగతి విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెంపొందిం చేందుకు కృషి చేస్తున్నారని చెప్పారు. విద్యార్థులకు స్ఫూర్తినిచ్చేలా వారి ఎదుగుదల, విజయాలు పిల్లలతో పంచుకుంటూ మంచి భవిష్యత్తు నిర్మాణంలో భాగస్వాములు కావాలని సూచించారు. పిల్లలు సమయాన్ని వృథా చేయకుండా, పాఠశాలలో ఉపాధ్యాయులు నేర్పించే పాఠాలలతో మరియు తల్లితండ్రుల గైడెన్స్ తో భవిష్యత్తును దృఢంగా మార్చుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ మల్లూరు పాఠశాలలో నూతన లైబ్రరీ రూమ్‌కి, పుస్తకాల ఏర్పాటుకు రూపాయలు 5 లక్షలు మంజూరు చేశారని మంత్రి వర్యులు తెలుపుతూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి సుబ్రమణ్యం, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణానికి రూ.50 వేలు విరాళం



**పులివెందుల– సూర్య వాస్తవం, డిసెంబర్ 05 :** పులివెందుల పట్టణం లోని జగనన్న కాలనీకి వెళ్లే 100 అడుగుల రోడ్ మార్గాన స్నేహిత అమృత హస్తం సేవాసమితి నిర్మిస్తున్న నూతన భవన సముదాయ నిర్మా ణానికి ప్రముఖ పారిశ్రామికవేత్త విరాళాన్ని అందించారు. శుక్రవారం స్నేహిత అమృత హస్తం సేవా సమితి అధ్యక్షుడు రాజుకు ప్రముఖ పారిశ్రామికవేత్త వైఎస్ ప్రకాష్ రెడ్డి తన నివాసం వద్ద రూ.50వేల మొత్తాన్ని విరాళంగా అందించారు. ఈ సందర్భంగా వైయస్ ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ కోవిడ్ –19 విపత్తు లలో స్నేహిత అమృత హస్తం సేవాసమితి బృందం చేసిన సేవలు,అంధత్వ నివారణ కోసం కార్నియా సేకరణ (నేత్రదానం),విద్య,వైద్య,పర్యావరణ సంరక్షణ రంగాలలోనూ విశిష్ట సేవలకు,స్నేహిత అమృత హస్తం సేవల విస్తృతికి భవన సముదాయం అవసరం ఎంతైనా ఉందన్నారు. అందుకు నావంతు బాధ్యతగా ప్రస్తుతం ఈ విరాళం అందజేస్తున్నానని, భవిష్యత్‌లో ఈ సంస్థకు మరింత సహాయ సహకారాలు అందజేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ భవన నిర్మాణంలో భాగస్వాములు వైయస్ ప్రకాష్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సేవాసమితి సభ్యులు మాల్యాద్రి,తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి లోకేష్ కృషితో కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

### - పేరెంట్స్-టీచర్స్ మీటింగ్‌లో బీటెక్ రవి



**పులివెందుల– సూర్య వాస్తవం, డిసెంబర్ 5:** ఎమ్‌జెపిఏపిసి స్కూల్ మెగా పిటిఎమ్ సమావేశంలో పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బిటెక్ రవి పాల్గొన్నారు. పులివెందుల విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యతను ప్రస్తుత ప్రభుత్వం చిత్తశుద్ధితో అమలు చేస్తోందని పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బిటెక్ రవి పేర్కొన్నారు. పులివెందుల మున్సిపాలిటీ లోని మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల బాలికల పాఠశాలలో జరిగిన పేరెంట్స్–టీచర్స్ మీటింగ్ లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిటెక్ రవి మాట్లాడుతూ గత ఐదేళ్ల పాలనలో విద్యా వ్యవస్థ కుంటుపడిందని, కానీ నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ కృషితో ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ దీటుగా తయారవుతున్నాయని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి వల్లే పేద విద్యార్థులకు కూడా కార్పొరేట్ స్థాయి విద్య అందుతోంది. విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేసి, విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా కల్పిస్తున్న ప్రభుత్వం మనది.” విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ పర్యవేక్షణలో ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారుతున్నాయి. గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన పాఠశాలలను నేడు అన్ని వసతులతో తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. గత ఐదేళ్లలో విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించారు. నాడు నిధులు లేక, వసతులు లేక విద్యార్థులు ఇబ్బంది పడ్డారు. కానీ నేడు ఎన్డీయే ప్రభు త్వం వచ్చాక పాఠశాలలకు మహర్దశ పట్టిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తొండూరు మండల టీడీపీ ఇంచార్జ్ శివ మోహన్ రెడ్డి, సింహాద్రిపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ రామసురా రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు

## సింహాద్రిపురం కస్తూర్బా పాఠశాలలో ఘనంగా తల్లిదండ్రుల టీచర్ల సమావేశం

### - ముఖ్య అతిథిగా హాజరైన తుంగభద్ర ప్రాజెక్టు హెచ్.ఎల్.సి చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి



**సింహాద్రిపురం– సూర్య వాస్తవం, డిసెంబర్ 5:** సింహాద్రిపురం మండలంలోని నిడెల్ల కస్తూర్బా గురుకుల పాఠశాలలో జరిగిన తల్లిదండ్రుల సమావేశంలో తుంగభద్ర ప్రాజెక్టు హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జోగిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు గురుకుల పాఠశాలలు బలమైన పునాదులు వేస్తున్నాయని కొనియాడారు. విద్యార్థుల పురోగతి కోసం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఇద్దరూ సమన్వ యంతో కృషి చేయాలని సూచించారు. పాఠశాలలోని వసతులను పరిశీలించి, విద్యార్థులకు అందుతున్న భోజనం నాణ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులలో మానసిక మరియు శారీరక దృఢత్వం పెంపొందించేందుకు ఉపాధ్యాయులు తప్పనిసరిగా యోగా, క్రీడలను నిర్వహించాలని ఆదేశించారు. ప్రస్తుత కాలంలో విద్యార్థులు మొబైల్ ఫోన్లకు దూరంగా ఉంటేనే చదువుపై ఏకాగ్రత పెరుగుతుందని, ఈ విషయంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పిల్లలను జాగ్రత్తగా గమనించాలని హితవు



# ఘనంగా తల్లిదండ్రుల, టీచర్ల సమావేశం



**పులివెందుల– సూర్య వాస్తవం, డిసెంబర్ 5:** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అచ్చువెల్లిలో ఘనంగా తల్లిదండ్రుల టీచర్ల సమావేశం నిర్వహించారు. శుక్రవారం పులివెందుల మండలంలోని అచ్చువెల్లి గ్రామంలోని జడ్పీహెచ్ఎస్,ఎమ్ పిపిఎస్ పాఠశాలలలో జరిగిన తల్లిదండ్రుల సమావేశంలో ప్రధానో పాధ్యా యులు వెంకట నాయుడు ఆధ్వర్యంలో రాజశేఖర్ రెడ్డి, అంగడి నాగేంద్ర, మధుసూదన్ రెడ్డిల పర్యవేక్షణలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమం నకు అచ్చువెల్లి గ్రామ సర్పంచ్ రమీజ ఎస్ ఎమ్ సి చైర్మన్లు షరీఫ్, మంజుల,పంచాయతీ సెక్రటరీ జ్యోతి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సూర్యుడు నాయక్, శ్రీనివాసులు, బాలయ్య, నాగరాజు నాయక్, విజయ లక్ష్మి,జార్జ్ విద్యార్థులు, పాల్గొన్నారు. ముందుగా తల్లిదండ్రులను విద్యార్థులు పూలను చల్లుకుంటూ పాఠశాల లోనికి ఆహ్వానం పలికారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యా యులు వెంకట నాయుడు మాట్లాడుతూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు పాఠశాలలు బలమైన పునాదులు వేస్తున్నాయని,విద్యార్థుల పురోగతి కోసం తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు ఇద్దరూ సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. 10వ తరగతి పిల్లలకు వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా పిల్లలను ప్రతిరోజూ ఉదయం 8గంటలకు పాఠశాల కు పంపాలని సాయంత్రం 5వరకు క్లాసులు ఉంటాయని, అలాగే తల్లిదండ్రులుతల్లికి వందనం’ పథకం ద్వారా విద్యార్థుల చదువుకు అండగా ప్రభుత్వం గా మీరు భాధ్యత తీసుకొని వారిని ఇంటిదగ్గర చదివించాలని కోరారు. పాఠశాల లో విద్యార్థులు చక్కటి రంగవల్లులు వేసి వాటిని వివిధ రకాల పూలతో అలంకరించారు. ఉపా ధ్యాయులు రాజశేఖర్ రెడ్డి, నాగేంద్రలు మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో విద్యార్థులు మొబైల్ ఫోన్లకు దూరంగా ఉంటేనే చదువుపై ఏకాగ్రత పెరుగుతుందని, ఈ విషయంలో తల్లిదండ్రులు,పిల్లలను జాగ్రత్తగా గమనించాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో చివరిగా విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అందరూ సహపంక్తిగా డొక్కాసీతమ్మ మధ్యాహ్న భోజనం ని తినడం జరిగింది.

### తల్లికి వందనం’ పథకం ద్వారా

# విద్యార్థుల చదువుకు అండగా ప్రభుత్వం

- విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో ప్రతిభను కనబర్చాలి
- పులివెందుల టీడీపీ ఇన్‌చార్జి బిటెక్ రవి

**తొండూరు – సూర్య వాస్తవం, డిసెంబర్ 5:** విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యార్థుల భవిష్యత్తు కోసం విద్యా వ్యవస్థలో గొప్ప మార్పులు తెస్తున్నారని బిటెక్ రవి పేర్కొన్నారు. శుక్రవారం తొండూరు మండలంలోని మహాత్మా జ్యోతిరావు పూలే బాలికల గురుకుల పాఠశాలలో జరిగిన మెగా పిటిఎమ్ సమావేశంలో బిటెక్ రవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిటెక్ రవి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా ప్రతిభను కనబర్చాలి విద్యార్థులను బల వంతంగా చదువుపై రుద్దకుండా చదువుతో పాటు వారు ఏ రంగంపై ఆసక్తి ఉన్నారో వాటి వైపు అడుగులు వేసే విదంగా తల్లిదండ్రులు ప్రోత్సహించాలి. మన జిల్లాకే చెందిన శ్రీ చరణి మహిళలల ప్రపంచ కప్‌లో ప్రతిభ కనబర్చి మన జట్టు కప్ గెలుచేందుకు తన వంతుగా కృషి చేసింది. ఆమె మన జిల్లాకు చెందడం



మనకు గర్వకారణం. మన విద్యార్థులు కూడా దేశం, రాష్ట్రం గర్వించే స్థాయికి ఎదగాలి. ప్రభుత్వం పాఠశాలల్లో ‘స్మార్ట్ కిచెన్స్’ ఏర్పాటు చేసి, పిల్లలకు పరిశుభ్రమైన, రుచికరమైన భోజనం సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తుంది. విద్యార్థుల్లో ధైర్యం, నాయకత్వ లక్షణాలు పెంచేందుకు ‘మాక్ అసెంబ్లీ’ నమూనా అసెంబ్లీ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నాం. పేదరికం చదువుకు అడ్డుకాకూడదని ‘తల్లికి వందనం’ పథకం ద్వారా విద్యార్థుల చదువుకు ప్రభుత్వం అండగా నిలుస్తోంది. ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికి ప్రభుత్వం తల్లికి వందనం ఇస్తుంది. చదువు పూర్తవ్వగానే ఉద్యోగాలు వచ్చేలా విద్యార్థులకు చిన్నప్పటి నుంచే ‘స్కిల్ డెవలప్‌మెంట్’ నైపుణ్యాభివృద్ధి నేర్పిస్తున్నాం. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ సదుపాయాలను వాడుకొని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రయోజకులుగా తీర్చిదిద్దాలని కోరుతున్నా అన్నారు. సీఎం చంద్రబాబు పులివెందులకు వచ్చేలోపే ముఖ్యమంత్రిని కలిసి పెండింగులో ఉన్న సమస్యలను పరిష్క రించాలని కోరుతున్నానన్నారు. తొండూరులో కొత్తగా నిర్మిస్తున్న మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల పాఠశాలను త్వరలోనే నిధులు మంజూరు చేయించి పూర్తి చేస్తామని తెలిపారు.



## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం



**సింహాద్రిపురం – సూర్య వాస్తవం, డిసెంబర్ 5:** సింహాద్రిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జరిగిన తల్లిదండ్రులు, ఉపా ధ్యా యుల సమావేశంకు మెగా పీటీఎం 3.0 పులివెందుల నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ డిఆర్‌డిఏ పిడి భాగ్యలక్ష్మి, ఎంపీడీవో శ్రీనివాసల రెడ్డి, ఎక్స్ జెడ్పిటిసి పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్ ఈ ఓ 1 ఖాదర్ భాషా, ఎంఈఓ 2 శారద హాజరైనారు. స్థానిక పాఠశాల హెడ్మాస్టర్ ఏ సతీష్ ప్రభు కుమార్ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది .ఈ సమావేశంలో వక్తలు ప్రభుత్వం విద్యకు ఎంతో ప్రాధాన్యత నిచ్చి అన్ని విధాలుగా ప్రోత్సహిస్తోందని విద్యార్థులు శ్రద్ధగా చదివి మంచి విలువలు కలిగిన విద్యనభ్యసించి సమాజానికి ఎంతో కొంత తిరిగి ఇవ్వగలిగే స్థాయికి ఎదగాలని కోరారు. 10వ తరగతి విద్యార్థులు 100 రోజుల ప్రణాళిక ప్రకారం శ్రద్ధగా చదివి మంచి మార్కులతో పాస్ కావాలని చెప్పారు.డి ఆర్‌డిఏ పీడీ పాఠశాల ఆవరణలోని సెంట్రల్ కిచెన్ నిర్మాణాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో ఎన్.ఎస్.ఎస్ విద్యార్థినుల వితరణ

**పులివెందుల– సూర్య వాస్తవం, డిసెంబర్ 5:** పులివెందులలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఎన్.ఎస్.ఎస్ విభాగం ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రత్యేక శిబిరము నల్లపురెడ్డి పల్లెలో నిర్వహించడంజరిగిందని కళాశాల డా.బి.శ్రీనివాసులు తెలిపారు.ఎన్.ఎస్.ఎస్ పి.ఒ.ఎన్.శ్రీనివాసుల రెడ్డి సారధ్యంలో 50 మంది ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్ల ప్రత్యేక శిబిరంలో భాగంగా ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణంలో పరిసరాల పరిశుభ్రత కార్యక్రమంలో పాల్గొన్నారు.ఇందులో భాగంగా వివిధ రకాల పిచ్చి మొక్కలను, చెట్లను పెరికివేసి, మురికితో కూడిన పరిసరాలను శుభ్రపరిచారు.ఈ కార్యక్రమంలో పీహెచ్ఎస్ ఆసుపత్రి డా.ఎస్.ఖాజా మౌనుద్దీన్, డిప్యూటీ డి.ఎం.హెచ్.ఒ, డా.ఎం.బాలాజీ, మెడికల్ ఆఫీసర్, పి.హెచ్.సి మరియు సిబ్బంది మరియు కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా.సి.బాలనారాయణ,ఆనందరావు, జ్యోత్స్న పాల్గొన్నారు. ఆసుపత్రి సిబ్బంది వాలంటీర్లకు భోజన సదుపాయాలు ఏర్పాటు చేశారు.




## ప్రజా సేవే లక్ష్యంగా ప్రజా దర్బార్

### - పులివెందుల టీడీపీ ఇన్‌చార్జి బిటెక్ రవి



**పులివెందుల – సూర్య వాస్తవం, డిసెంబర్ 5:** ప్రజా సమస్యల సత్వర పరిష్కారమే ధ్యేయంగా పులివెందుల టీడీపీ కార్యాలయం వేదికగా టీడీపీ ఇన్‌చార్జి బిటెక్ రవి ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. శుక్రవారం పులివెందుల నియోజకవర్గం నుండి ప్రజలు తరలివచ్చి తమ సమస్యలను విన్నవించారు. ప్రజల వినతులను స్వీకరించిన బిటెక్ రవి , వెంటనే స్పందిస్తూ అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారు.ప్రజల సమస్యలను నేరుగా అడిగి తెలుసుకుని సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ ప్రజా సమస్యల కోసం పులివెందులలో తెలుగుదేశం పార్టీ ఎప్పుడు తలుపులు తెరిచే ఉంటుందని, తారతమ్యం లేకుండా ప్రజాసేవే లక్ష్యంగా కూటమీ ప్రభుత్వం పని చేస్తుందని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో పులివెందుల ప్రజలు తెలుగుదేశం పార్టీకి అత్యధిక మెజార్టీ చూపుతున్నారని, రానున్న స్థానిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అత్యధిక మెజారిటీతో గెలిచి తెలుగుదేశం పార్టీ జెండా పాతుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అతిథి అధ్యాపకులుగా దరఖాస్తు ఆహ్వానం

### - ప్రిన్సిపల్ డా.బి. శ్రీనివాసులు

**పులివెందుల – సూర్య వాస్తవం, డిసెంబర్ 5:** పులివెందుల పట్టణంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకులుగా పనిచేయడానికి దరఖాస్తులను ఆహ్వా నిస్తున్నట్లు ప్రిన్సిపల్ డా.బి. శ్రీనివాసులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈనెల 8వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు కళాశాలలో మౌఖిక పరీక్షతో పాటు డెమో నిర్వహించి త్రిసభ్య కమిటీ ఎంపిక ద్వారా నియామకాలు జరుగుతాయన్నారు. స్టాటిస్టిక్స్, ఫిజికల్ డైరెక్టర్ సబ్జెక్టులలో ఖాళీలు ఉన్నాయన్నారు. ఈ పోస్టులకు పీజీ డిగ్రీలో 55శాతం నెట్,సెట్, పి.హెచ్.డి, బోధన అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు.

## సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నియంత్రణ ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత

**- మున్సిపల్ కమిషనర్ రాముడు**





**పులివెందుల - సూర్య వాస్తవం, డిసెంబర్ 5:** ప్లాస్టిక్ రహిత సమాజం మనందరి బాధ్యతని పులివెందుల పురపాలక కమిషనర్ రాముడు పేర్కొన్నారు. శుక్రవారం మున్సిపల్ కమిషనర్ డి.రాముడు ఆదేశానుసారం వార్డు సచివాలయ శానిటరీ సెక్రటరీలు స్థానిక మెయిన్ రోడ్డు నందు గల, హోటళ్ల, కూరగాయల బండ్ల నుండి ప్రభుత్వ నిషేధిత సింగిల్ యూస్ ప్లాస్టిక్ కవర్లను, ప్లాస్టిక్ క్యారీ బ్యాగులను స్వాధీనం చేసుకున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ నిషేధిత సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లను విక్రయిస్తే సదరు అంగడి లైసెన్సులను రద్దు చేసి అపరాధ రుసుము విధిస్తామ న్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులు మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నియంత్రణ ప్రతి పౌరు డి సామాజిక బాధ్యతగా గుర్తించాలన్నారు. ప్లా స్టిక్ వస్తువులకు ప్రత్యామ్నాయంగా భూమిలో కలసిపోయే విస్తరాకు ప్లేట్స్, మట్టిపాత్రలు, పేపరు, క్లాతబ్యాగ్స్, స్టీల్‌ప్లేట్‌లు వాడుతూ ప్రతి ఒక్కరి బాధ్యతగా పర్యావరణాన్ని రక్షించాల న్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది హోటల్ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**- జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఖాజా మౌనిద్దీన్**





**పులివెందుల - సూర్య వాస్తవం, డిసెంబర్ 5:** పులివెందుల అర్బన్ పెద్దరంగాపురం ప్రాంతంలో ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్న ఫ్రైడే-డ్రై డే కార్యక్రమాన్ని జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్:ఖాజా మౌనుద్దీన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన అక్కడి గృహాలను పరిశీలించి, పరిసరాలలో దోమల పెరుగుదలకు కారణమయ్యే నీటి నిల్వలను తొలగించడం ఎంత ముఖ్యమో ప్రజలకు వివరించారు.డాక్టర్ ఖాజా మౌనిద్దీన్ గారు మాట్లాడుతూ ప్రతి ఇంట్లో వారానికి ఒక రోజు డ్రై డే పాటించడం ద్వారా దోమల వృద్ధి తగ్గుతుందని, తద్వారా డెంగ్యూ, మలేరియా, చికున్ గున్యా వంటి దోమల ద్వారా వచ్చే వ్యాధులను నియంత్రించవచ్చని, ఇంటి లోపల మరియు బయట ఉపయోగించని కంటైనర్లలో, కూలర్‌లలో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్:ఖాజా మౌనిద్దీన్ తెలిపారు.సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలను రాత్రి సమయంలో దోమతెరాలు వాడాలి అని సిద్దయ్య తెలిపారు.ఈ కార్యక్రమములో ఆరోగ్య కార్యకర్తలు శేషగిరి నాయక్, శైలజ, ఆశా కార్యకర్త పద్మ పాల్గొన్నారు.

## తల్లిదండ్రులు- ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం

**బడి పిలుపు- వికసిత్ ఆంధ్రకు మలుపు**



**వేంపల్లి - సూర్య వాస్తవం, డిసెంబర్ 5:** వేంపల్లి మండలంలోని టీవీస్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నంత పాఠశాల తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం( మెగా పి టి ఎం 3.0) నిర్వహించారు. ఈ ఆత్మీయ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి హాజరయ్యారు. పాఠశాలలో అమలు చేస్తున్న విద్య కార్యక్రమాలు విద్యార్థుల విద్యాప్రగతి హాజరు శాతం నైపుణ్య అభివృద్ధి వంటి అంశాలపై ఆయన ఉపాధ్యాయులు తల్లిదండ్రులతో సమీక్షించారు. అదేవిధంగా విద్యార్థులకు ప్రభుత్వం అందజేస్తున్న స్మార్ట్ లాప్టాప్ ల వినియోగం డిజిటల్ లెర్నింగ్ విధానాలు పరిశీలన చేయడం మరియు విద్యార్థులు అధునాతన సాంకేతికతను సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి పాఠశాల అభివృద్ధి కోసం రూ.50వేలు పాఠశాల బ్యాంకు ఖాతాలో జమ చేస్తామని తెలిపారు, ఈ మొత్తం పై వచ్చే వడ్డీని ప్రతి ఏడాది పదవ తరగతి ప్రతిభగల విద్యార్థులకు బహుమతులుగా ఇవ్వాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులకు తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# విద్యాభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం కృషి

**- టీడీపీ మండల కన్వీనర్ రామమునిరెడ్డి**



**వేంపల్లె- సూర్య వాస్తవం, డిసెంబర్ 5 :** విద్యాభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తున్నట్లు టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఉర్దూ జూనియర్ కళాశాల బడి పిలుపు - వికసిత్ ఆంధ్రకు మలుపు కార్యక్రమములో భాగంగా కళాశాల ప్రిన్సిపాల్ రవి ఆధ్వర్యంలో తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమ జీవిత లక్ష్యాలను సాధించడానికి తల్లిదండ్రులు కలలు కంటారని అకలలను నిజం చేసేందుకు ప్రణాళిక బద్దంగా చదవాలని కోరారు. ఇష్టంతో చదివినప్పుడే భవిష్యత్తులో జీవితం అంధ కారం కాకుండా ఉంటుందని తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వ కళాశాలలో చదివే విద్యా ర్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలతో పాటు మధ్యాహ్న భోజన పథకం కూడ అమలు చేస్తున్నట్లు చెప్పారు. మంచి సదుపాయాలతో ప్రభుత్వ ఉర్దూ ఇంటర్ కళాశాల ఉండడం ప్రతి ఒక్కరూ సంతోషంగా భావించాలని చెప్పారు. ఆధునాతన ల్యాబ్ సౌకర్యం కూడ విద్యార్థులకు ఉందన్నారు. విద్యా శాఖ మంత్రి లోకేష్ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు అనేక సంస్కరణలను తీసుకొని వస్తున్నట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వం అందించే సదుపాయాలను, పథకాలను ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇంటర్ కళాశాల అభివృద్ధి కోసం టిడిపి ఇన్ చార్జ్ బిటెక్ రవి ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని చెప్పారు. ఎంపిటిసి రహంతుల్లా, మైనార్టీ మండల కన్వీనర్ తెలంగాణ వలి లు మాట్లాడుతూ విద్యార్థులు మధ్యలో చదువును ఆపి వేయకుండా ఉన్నత చదువులు చదవాలని కోరారు. పరీక్ష సమయం దగ్గర పడుతున్నదని కాబట్టి విద్యార్థులు ఎక్కువగా చదువుపైనే దృష్టి పెట్టాలని కోరారు. అనంతరం క్రీడాల్లో, విద్యలో రాణించిన విద్యార్థులకు సర్టిఫికెట్లు, మెమొంటోలను టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రవి, టిడిపి పట్టణ అధ్యక్షుడు నామా వేమకుమార్, ఎంపిటిసి రహంతుల్లా ఖాన్, మండల మైనార్టీ కన్వీనర్ తెలంగాణ వలి, వైసీపీ నేత మటన్ బాబా, కళాశాల కమిటీ ఛైర్మన్ అబ్దుల్ గఫార్ బాష, మహమ్మద్, గౌస్ బాబా, సుబహన్, డక్కా రమేష్, ఇస్మాయిల్, కాంట్రాక్టర్ మధుసూదన్ రెడ్డితో పాటు అధ్యాపకులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# క్రీడల్లో అనంత మెడికోల విజయం స్ఫూర్తిదాయకం

**- యువ డాక్టర్లను అభినందించిన మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఎం. విజయశ్రీ**



**అనంతపురం వైద్యం - సూర్య వాస్తవం, డిసెంబర్ 5:** ఈ నెల 28 నుంచి 30 వరకు జి.ఎస్.ఎల్ మెడికల్ కాలేజీ రాజమండ్రిలో కళాశాల క్రీడా మైదానంలో నిర్వహించిన డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం 27వ అంతర కళాశాల రాష్ట్రస్థాయి క్రీడోత్సవాలలో అనంతపురం ప్రభుత్వ వైద్య కళాశాల మెడికోలు వాలీబాల్, చెస్, ఫుట్ బాల్, టెన్నిస్ పోటీలలో పాల్గొని యూనివర్సిటీ లెవెల్‌లో చెస్, పోటీలలో తృతీయ బహుమతిని సాధించడం జరిగింది మెడికల్ కళాశాలకు గర్వకారణమని, క్రీడలలో అద్భుతమైన విజయాలను సాధిస్తున్న మెడికల్ స్టూడెంట్స్ ను అభినందిస్తున్నానని, కళాశాల మనకేమిచ్చిందని కాదు కళాశాలను రాష్ట్ర జాతీయ అంతర్జాతీయ స్థాయిల్లో ఏవిధంగా నిలబెట్టాలి అనే ఆకాంక్షతో కష్టపడుతున్న విద్యార్థులు ఉండడం మా కళాశాల అదృష్టం అన్నారు. వైస్ ప్రిన్సిపాల్‌లు ఆచార్య డాక్టర్ శంకర్, ఆచార్య డాక్టర్ షారోన్ సోనియా, ఆచార్య డాక్టర్ తెలుగు మధుసూదన్ లు మాట్లాడుతూ, క్రీడలలో కూడా మునుపెన్నడూ లేనంత అభివృద్ధిని చేస్తూ..విద్యార్థులను ప్రోత్సహిస్తూ, చదువుతో పాటు క్రీడల్లో కూడా మంచి అవకాశా లను ఇచ్చి ప్రోత్సహిస్తున్న అనంత మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.విజయశ్రీ కృషి ఈ విజయాలకు కారణమని తెలిపారు. ఫిజికల్ డైరెక్టర్ ఎం నరసింహ నాయక్ ను విద్యార్థులను అన్ని రకాలుగా తీర్చిదిద్దుతూ విజయాలను సాధించే విధంగా తయారు చేయడం అభినందనీయమనీ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం విజయశ్రీ తెలిపారు. చెస్ పోటీలో తృతీయ బహుమతి సాధించిన బి దీపక్, లోకేష్ నాయక్, యు అరుస్, విశాల్ ధనుష్, తదితర వైద్య విద్యార్థులను ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం విజయశ్రీ, సూపరింటెండెంట్ ఆచార్య కె ఎల్ సుబ్రమణ్యం ,వైస్ ప్రిన్సిపాల్ లు డాక్టర్ ఆచార్య షారోన్ సోనియా, డాక్టర్ తెలుగు మధుసూదన్, స్పోర్ట్స్ కమిటీ సభ్యులు ఆచార్య డాక్టర్ ఎస్ ఉమా మహేశ్వం రావు, డాక్టర్ వరదరాజులు, డాక్టర్ ఆదిరెడ్డి పరదేశినాయుడు, డాక్టర్ పునర్జీవన్ కుమార్, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ లు డాక్టర్ సుమన గోపీచంద్, డాక్టర్ లలిత భవాని, ఫిజికల్ డైరెక్టర్ ఎం.నరసింహ నాయక్ అభినందించారు. భవిష్యత్తులో కూడా మరిన్ని పోటీలలో పాల్గొని మరిన్ని బహుమతులను సాధించాలని ప్రిన్సిపాల్ ప్రోత్సహించారు.

## మైక్రోబయాలజీ విభాగంలోని హెచ్ఐవి పరీక్ష కేంద్రాలు పునః ప్రారంభం



**అనంతపురం వైద్యం - సూర్య వాస్తవం, డిసెంబర్ 5:** గత నెల నవంబర్ 11వ తేదీన ప్రభుత్వ మెడికల్ కళాశాల లోని మైక్రోబయాలజీ విభాగంలోని హెచ్ఐవి పరీక్ష కేంద్రాలైన ఎస్ఆర్ఎల్, వైరల్ లోడ్ ల్యాబ్ లో షార్ట్ సర్క్యూట్ వలన అగ్ని ప్రమాదం జరిగింది. ఈ సంఘటన లో ఆస్తి నష్టం జరిగింది. ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదు. నవంబర్ 13 వ తేదీన ఆంధ్ర ప్రదేశ్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ జేడీ డాక్టర్ కామేశ్వర ప్రసాద్ ల్యాబ్ ను పరిశీలించి నిధులు మంజూరు చేశారు. ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య డాక్టర్ ఎం విజయశ్రీ , మైక్రోబయాలజీ విభాగాధిపతి డాక్టర్ బి శాంతి రెడ్డి, అసోసియట్ ప్రొఫెసర్లు,ల్యాబ్ ఇన్చార్జిలు అయిన డాక్టర్ హైమావతి మరియు డాక్టర్ శైలజ గారి ఆధ్వర్యంలో టెక్నికల్ ఆఫీసర్స్ డాక్టర్ అనురాధ, డాక్టర్ నాగమణి ల్యాబ్ టెక్నీషియన్లు గురుప్రసాద్ మరియు నరేశ్ రెండు వారాల్లోనే పనులు పూర్తి చేయడం జరిగింది. డిసెంబర్ 4వ తేదీన ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య డాక్టర్ ఎం విజయశ్రీ చేతుల మీదుగా పరీక్ష కేంద్రం పునః ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ఆచార్య డాక్టర్ టి మధు, మైక్రోబయాలజీ విభాగాధిపతి డాక్టర్ బి. శాంతి రెడ్డి, మైక్రోబయాలజీ అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు. ప్రస్తుతం ల్యాబ్ అందుబాటులో ఉంది.

## అహోబిలాపురం ప్రాథమిక పాఠశాలలో తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం





**పులివెందుల- సూర్య వాస్తవం, డిసెంబర్ 5:** పులివెందుల పట్టణ పరిధిలోని అహోబిలాపురం ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం తల్లితండ్రుల, ఉపాధ్యాయుల మెగా 3 ఆత్మీయ సమావేశం ప్రధానోపాధ్యాయురాలు అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వార్డ్ కౌన్సిలర్ పద్మావతి, విశిష్ట అతిధిగా పులివెందుల మండల ఎంఈఓ ఎస్ రామానాయుడు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు హేమాదేవి మరియు ఎంఈఓ రామానాయుడు తమ పిల్లలకు విలువైన సందేశాన్ని ఇచ్చారు.. కార్యక్రమంలో ఎస్ఎమ్‌సి చైర్మన్ లావణ్య వైస్ చైర్మన్ నవీన, సిఆర్ఎమ్‌టిలు సావిత్రి, రాంమోహన్ రెడ్డి, ఉమ, ఓబులేసు, పాఠశాల ఉపాధ్యాయులు వెంకట్ నాథ్ రెడ్డి, శశికళ, ఉష, ప్రమీల, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలను ప్రయోజకులుగా తీర్చిదిద్దాలి

**- పేరెంట్స్-టీచర్స్ మీటింగ్ లో ముఖ్య అతిగా పేర్ల శేషారెడ్డి**



**వేముల- సూర్య వాస్తవం, డిసెంబర్ 5:** ఎమ్‌జెపి ఏపి బిసి స్కూల్ మెగా పిటిఎమ్ సమావేశంలో టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్ధసారధి రెడ్డి సోదరుడు పేర్ల శేషారెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం వేముల మండలం కేంద్రంలోని ప్రభుత్వం జూనియర్ కళాశాల జరిగిన పేరెంట్స్-టీచర్స్ మీటింగ్‌లో ముఖ్య అతిగా పేర్ల శేషారెడ్డి మరియు స్టూడెంట్స్ పేరెంట్స్ అండ్ టీచర్స్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ…మన విద్యార్థులు కూడా దేశం, రాష్ట్రం గర్వించే స్థాయికి ఎదగాలి. ప్రభుత్వం పాఠశాలల్లో 'స్మార్ట్ కిచెన్స్' ఏర్పాటు చేసి, పిల్లలకు పరిశుభ్రమైన, రుచికరమైన భోజనం సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తుంది. విద్యార్థుల్లో ధైర్యం, నాయకత్వ లక్షణాలు పెంచేందుకు 'మాక్ అసెంబ్లీ' నమూనా అసెంబ్లీ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నాం. పేదరికం చదువుకు అడ్డుకాకూడదని 'తల్లికి వందనం' పథకం ద్వారా విద్యార్థుల చదువుకు ప్రభుత్వం అండగా నిలుస్తోంది. ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికి ప్రభుత్వం తల్లికి వందనం ఇస్తుంది. చదువు పూర్తవ్వగానే ఉద్యోగాలు వచ్చేలా విద్యార్థులకు చిన్నప్పటి నుంచే 'స్కిల్ డెవలప్‌మెంట్' నైపుణాృభివృద్ధి నేర్పిస్తున్నాం. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ సదుపాయాలను వాడుకొని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రయోజకులుగా తీర్చిదిద్దాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు అధ్యాపకు సిబ్బంది టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యతోనే ఉన్నత శిఖరాలు చేరుకోవచ్చు

**- పులివెందుల ఎంపీడీవో కృష్ణమూర్తి**



**పులివెందుల- సూర్య వాస్తవం, డిసెంబర్ 5:** విద్య ద్వారానే ఉన్నత లక్ష్యాలు సాధ్యమవుతాయని పులి వెందుల ఎంపీడీవో కృష్ణమూర్తి పేర్కొన్నారు. శుక్రవారం పులివెందుల మండలం ఆర్ తుమ్మలపల్లిలోని శ్రీ శారద ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఎంపీడీవో కృష్ణమూర్తి అధ్యక్షతన ప్రధానోపాధ్యాయులు శివశంకర్, పాఠశాల నిర్వహణ కమిటీ చైర్మన్ చంద్రకళ ఆధ్వర్యంలో తల్లిదండ్రుల మరియు ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ పిల్లలను మొబైల్ ఫోన్ కు దూరంగా ఉంచాలని, ఆరోగ్య సంరక్షణ కొరకు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించేందుకు ప్రాధాన్యతనివ్వాలని తెలియజేశారు. అసిస్టెంట్ హరి ఓబుల్ రెడ్డి, మహిళా పోలీస్ నీలిమ, ఆదిత్య బిర్లా ఎగ్జిక్యూటివ్ సైలేంద్ర కుమార్, పంచాయతీ సెక్రటరీ గుర్రప్ప తదితరులు పాల్గొన్నారు.

## బూత్ అబ్జర్వర్‌గా పీవీ రమణను నియమించిన కూటమి ప్రభుత్వం



**వేంపల్లి - సూర్య వాస్తవం, డిసెంబర్ 5:** కడప టిడిపి ఆఫీస్ నుంచి సూచనల మేరకు వేంపల్లి వృషభలేశ్వర దేవస్థానం ఛైర్మన్ పివి రమణను బద్వేల్ నియోజకవర్గంలోని 5 బూత్, పోరుమామిళ్లలో 6 బూత్ లకు అబ్జర్వర్గా నియామకం చేసింది దేవస్థాన చైర్మన్ పీవీ రమణ నియోజకవర్గం ఇన్చార్జి మా రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డిని కలిసి వెంటనే బద్వేల్ నియోజకవర్గం సందర్శించి బద్వేల్ పట్టణ మాజీ ఎమ్మెల్యే విజయ లక్ష్మమ్మ మరియు పట్టణ అధ్యక్షుడు రవికుమార్ రెడ్డి కలిసి ఆ తర్వాత నియోజకవర్గంలోని కార్యకర్తలను కలవడం జరిగిందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎంపీ రమణ తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ కిచెన్స్‌కి అనుసంధానంగా స్మార్ట్ ఫామ్స్

**- ప్రకృతి వ్యవసాయం జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ప్రవీణ్ కుమార్**



**తొండూరు- సూర్య వాస్తవం, డిసెంబర్ 5:** ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన పోషక విలువలు ఉన్న పౌష్టిక ఆహారాన్ని అందించడమే ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్స్‌కి నాణ్యమైన రసాయనాలు లేని పకృతి వ్యవసాయం ద్వారా పండించే కూరగాయలను ఆకుకూరలను నిత్యం సరఫరా చేయడానికి కావలసిన సాధ్యాసాధ్యాలను ప్రకృతి వ్యవసాయం జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ప్రవీణ్ కుమార్ పరిశీలించారు శుక్రవారం ఆయన తొండూరు మండలంలోని తొండూరు, బూచుపల్లి, బోడివారి పల్లె ప్రాంతాల్లో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను సందర్శించారు ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన రుచికరమైన న్యూట్రిషన్ తో కూడిన ఆహారాన్ని అందించడానికి ప్రకృతి వ్యవసాయం ద్వారా వచ్చిన ఉత్పత్తులను సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్స్ కి అందిస్తామని రైతులు కూడా ప్రకృతి వ్యవసాయం వైపు అడుగులు మొదలుపెట్టాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా అధికారి భరత్, ఎన్ఎఫ్ఐ సిబ్బంది ,రైతు శాస్త్రవేత్తలు, ఐసిఆర్పిలు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

## కదిరి పాలిటెక్నిక్ అధ్యాపకుడికి డాక్టరేట్

**కదిరి - సూర్య వాస్తవం, డిసెంబర్ 5 :** అమడుగూరు మండలం గువ్వల పల్లికి చెందిన గులిమే రవికి అనంతపురం జేఎన్టీయూ యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ లభించింది. ఈయన కదిరి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో భౌతిక శాస్త్ర అధ్యాపకుడిగా విధులు నిర్వహిస్తున్నాడు. ఆయన "సింతసిస్ అండ్ క్యారెక్టరైజేషన్ ఆఫ్ టెర్నరీ నానో కాంపోసైట్స్: ఇన్సైడ్స్ ఇన్‌టూ స్ట్రక్చరల్, సర్ఫేస్ ఏరియా అండ్ మ్యాగ్నెటిక్ ప్రాపర్టీస్" అనే అంశంపై ప్రొఫెసర్ కె.త్యాగరాజన్ పర్యవేక్షణలో పరిశోధన సమర్పించడంతో డాక్టరేట్ వచ్చిందని ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా కదిరి పాలిటెక్నిక్ సిబ్బంది రవికి అభినందనలు తెలియజేశారు.



# విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట

**లక్కిరెడ్డిపల్లి - సూర్య వాస్తవం, డిసెంబర్ 5 :** రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి ఎంతో పెద్దపీట వేసిందని రాయచోటి నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఏపీ మోడల్ స్కూల్లో తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... రాయచోటి నియోజక వర్గంలోని ఏపీ మోడల్ స్కూల్ ఎక్కువ ఉన్నాయని అందులో ప్రతి పాఠశాలలోనూ దాదాపు వెయ్యి మందికి పైగా విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు అని ప్రైవేట్ పాఠ శాలలకు దీటుగా ఏపీ మోడల్ స్కూల్ పనిచేస్తు న్నాయని ఈ పాఠశాలలో విద్యార్థిని చేర్చాలంటే ప్రవేశ పరీక్ష నిర్వహించి ఉత్తీర్ణైన వారికి మాత్రమే సీటు కల్పిస్తున్నారని ఆయన అన్నారు. లక్కిరెడ్డిపల్లి మోడల్ స్కూల్ కాంపౌండ్ లో మినరల్ వాటర్ సిమెంట్ పనులు ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారు. అంతేగాకుండా 10 ఇంటర్మీడియట్ లో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులకు నగదు బహుమతులు ప్రధానం చేస్తామని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం, తల్లికి వందనం ఎన్నో పథకాల ప్రవేశపెట్టి విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఇస్తున్నారని ఆయన అన్నారు. రాబోయే కాలంలో విద్యార్థుల్లో శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించేందుకు అటల్ టింకరింగ్ ల్యాబ్ లు ఏర్పాటు చేయడం గొప్ప విషయం అన్నారు. విద్యార్థులు క్రీడల్లో ముందుకు సాగాలని అలాంటి విద్యార్థులకు ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసి జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొనేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు ప్రశంసా పత్రాలు అందజేశారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వరాల రమేష్, మండల టిడిపి అధ్యక్షుడు యనమల మదనమోహన్ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్.ఎం.డి షఫినాయక్ పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ విశ్వనాథ ఎంపీడీవో రెడ్డయ్య ఎంఈఓ చక్రే నాయక్ పాఠశాల ప్రత్యేక అధికారి ఉషారాణి డిప్యూటీ ఎంపీడీవో వరప్రసాద్ ఎంఈఓ 2 వెంకటసుబ్బయ్య వైస్ ప్రిన్సిపల్ రాజ్ కుమార్ ప్రతాపరెడ్డి గంగయ్య విద్యార్థులు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.






## ఈవోగా ప్రమోషన్‌పై వెళుతున్న కడప సురేష్‌కు ఘన సన్మానం



**వేంపల్లి - సూర్య వాస్తవం, డిసెంబర్ 5:** గండి వీరాంజనేయ స్వామి దేవస్థానంలో సూపరిండెంట్‌గా పనిచేస్తున్న కడప సురేష్‌కు ఫస్ట్ గ్రేట్ ఈవోగా ప్రమోషన్ రావడంతో శుక్రవారం గండి దేవస్థానంలోనే సిబ్బంది ఈవో వెంకటసుబ్బయ్య ప్రధాన అర్చకులు కేసరి ఉప ప్రధాన అర్చకులు రాజా రమేష్ మాజీ చైర్మన్ కల్లూరు వెంకటస్వామి కడప సురేష్ కు శాలువాలు కప్పి పూలదండలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టెంపుల్ ఇన్స్పెక్టర్ రవిచంద్ర రెడ్డి సీనియర్ అసిస్టెంట్ మురళీకృష్ణ లక్ష్మయ్య భారతి దేవస్థాన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## బడిపిలుపు వికసిత్ ఆంధ్రకు మలుపు

**- మోటకట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్**



**అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం, డిసెంబర్ 05:** విద్యార్థుల తల్లిదండ్రులకు బడి పిలుపు వికసిత్ ఆంధ్రకు మలుపు అని మండల తెలుగుదేశం నాయకులు వంగిమళ్ళ శివప్రసాద్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఉదయం మోటకట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి తల్లిదండ్రుల తోడ్పాటు ఎంతో అవసరం అన్నారు. పాఠశాలలో మౌలిక సదుపాయాలను కల్పించడానికి తన వంతు సహాయసహకారాలను అందిస్తామన్నారు. పాఠశాల అనంతరం విద్యార్థులు ఇంటిదగ్గర ఏ విధంగా చదువుతున్నారో తల్లిదండ్రులు పరిశీలించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని చప్పిడి పద్మజ, డిప్యూటీ ఎంపీడీవో సునీల్ కుమార్, మండల అగ్రికల్చరల్ ఆఫీసర్ కిషోర్ నాయక్ , సచివాలయం సెక్రటరీ సురేష్ బాబు, డైట్ ఇన్చార్జి ప్రిన్సిపల్ మడితాటి నరసింహారెడ్డి, అధ్యాపకులు శివ భాస్కర్, పాఠశాల ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.




## పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి

**- రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి విజ్ఞప్తి చేసిన పిడిఎస్‌యు, ఆర్ఎస్ఎఫ్, ఎన్ఎన్ఎస్ఎఫ్, ఏపీఎస్ వైఎఫ్ నాయకులు**



**అన్నమయ్య బ్యూరో - సూర్యవాస్తవం, డిసెంబర్ 05:** రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని కోరుతూ రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి అన్నమయ్య జిల్లా రాయచోటి జిల్లా కేంద్రంలో శుక్రవారం పిడిఎస్‌యు, ఆర్ఎస్ఎఫ్, ఎన్ఎన్ఎస్ఎఫ్, ఏపీఎస్ వైఎఫ్ నాయకులు అంకన్న, డిఎం ఓబులేష్ యాదవ్, ప్రసన్నకుమార్, ఓబయ్య, రెడ్డి సాయి, వెంకటేశ్ తదితరులు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం వలన పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడంతో ఇంజనీరింగ్, డిగ్రీ, నర్సింగ్, ఎంబీఏ ,ఎంసీఏ కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులుకు కోర్సులు పూర్తయినా కూడా ఉన్నత చదువులకు సర్టిఫికెట్లు ఇవ్వకుండా వేధిస్తున్నారని కావున రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేసేటట్లు చర్యలు తీసుకోవాలని మంత్రి మండిపల్లికి విజ్ఞప్తి చేశారు.

## జిల్లాలో 6, 7 తేదీల్లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పర్యటన

**- జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**



**అనంతపురం కలెక్టరేట్ - సూర్య వాస్తవం, డిసెంబర్ 05 :** జిల్లాలో ఈనెల 6, 7 తేదీల్లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయా నంద్ పర్యటించనున్నారని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 6వ తేదీన శనివారం ఉదయం 7:50 గంటలకు విజయవాడ నుంచి బయలుదేరి 09:35 గంటలకు బెంగళూరు ఎయిర్ పోర్ట్‌కు సీఎస్ చేరుకుని, అక్కడి నుంచి బయలుదేరి రోడ్డు మార్గాన అనంతపురం కలెక్టరేట్‌కి 11:45 గంటలకు చేరుకుని అనంతపురం కలెక్టరేట్లో పీఎం కుసుమ్, పీఎం సూర్యఘర్ మరియు అన్ని ఎన్ఆర్ఈడిసిఏపి ప్రాజెక్టులపై ఆయా శాఖల జిల్లా అధికారులతో సీఎస్ సమీక్ష నిర్వహించి రాత్రికి అనంతపురంలోనే బస చేసి, మరుసటి దినం 7 వతేదీ ఉదయం 10 గంటలకు అనంతపురం నుంచి రోడ్డు మార్గాన హైదరాబాద్ కు సిఎస్ తిరుగు ప్రయాణం కానున్నారని ఆ ప్రకటనలో కలెక్టర్ తెలిపారు.

## చికిత్స పొందుతున్న లక్ష్మీదేవిని పరామర్శించిన జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతి రెడ్డి



**పామిడి - సూర్య వాస్తవం, డిసెంబర్ 5:** గుంతకల్లు మండలం నెలగొండ గ్రామంలో రోడ్డుపై మురుగు నీళ్లు పారుతూ పాచి పట్టడం జరిగింది. ఈ విషయం తెలియని పైగిరి లక్ష్మీదేవి క్రిందికి పడి చెయ్యి విరగడంతో గుంతకల్లు ప్రీతి నర్సింగ్ హోమ్ లో ఆపరేషన్ చేసి చేతికి రాడ్ వేయడం జరిగింది. విషయం తెలుసుకున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతి రెడ్డి ఆసుపత్రికి వెళ్లి ఆమెను పరామర్శిస్తూ ఆమె ఆరోగ్య పరిస్థితిని, ప్రమాదానికి గల కారణాలను ఆమెను అడిగి తెలుసుకున్నారు. డాక్టర్లతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఆమె వెంట వైయస్సార్ సిపిఎస్ సీనియర్ నాయకులు పాటిల్ యుగంధర్ రెడ్డి, పాటిల్ జయరామిరెడ్డి, ఎస్సీ సెల్ నాయకులు జిన్నా మస్తాన్, బిసి సెల్ మండల ఉపాధ్యక్షుడు మధు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించుకుందాం

- డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్‌గా మార్చడమే ప్రభుత్వ లక్ష్యం
- ఆర్ఎస్ఎఫ్ విద్యార్థుల్లో, యువతలలో సమాజం పట్ల చైతన్య కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయం
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా, యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



**అన్నమయ్య బ్యూరో– సూర్య వాస్తవం, డిసెంబర్ 5:** ఆర్ఎస్ఎఫ్ ముద్రించిన ఓ యువత డ్రగ్స్ సమాజం కోసం పాటుపడతాం పోస్టర్‌ను రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా రిలీజ్ చేస్తున్న రెవల్యూషనరీ స్టూడెంట్స్ ఫోరం యువతను చైతన్యం చేయడం అభినందనీయం -మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి. రెవల్యూషనరీ స్టూడెంట్స్ ఫోరం ముద్రించిన ఓ యువత డ్రగ్స్ రహిత సమాజం కోసం పాటు పడదాం అనే పోస్టర్ ను రాయచోటిలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆవిష్కరణ చేశారు. డగ్స్ రహిత సమాజాన్ని నిర్మించుకోవడం లో యువత భాగస్వామ్యం కావాలని రెవల్యూషనరీ స్టూడెంట్స్ ఫోరం యువతను చైతన్యం చేయడం అభినందనీయమని మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి కొనియాడారు. రెవల్యూషనరీ స్టూడెంట్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డి. ఎం. ఓబులేసు యాదవ్, పీడిఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు యం. అంకన్న, ఆర్ఎస్ఎఫ్ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు వెంకటేష్ యాదవ్, కడప జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డి సాయి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నేటి ఆధునిక సమాజంలో అభివృద్ధిలో భాగస్వాములు కావలసిన యువత నేడు మాదక ద్రవ్యా లకు బానిసలు అవుతున్నారు చాపకింద నీరులా వ్యాపిస్తున్న డ్రగ్స్ ను ఇప్పటికైనా అరికట్టకపోతే యువత భవిష్యత్తు అంధకారం అవుతోంది. సరదాగా మొదలయ్యే ఈ అలవాటు.. చివరికి బానిసగా మార్చుకుంటుంది. డ్రగ్స్ కోసం అసాంఘిక, అరాచక, హింసాత్మక నేరాలు చేసేందుకు కూడా బాధితులు వెనకాడరు. స్నేహితులు, బాంధవ్యాలను మరిచి ఒంటరిగా కుంగిపోయి.. చివరికి ఆత్మహత్యలకు కూడా దారితీసే అవకాశాలు కూడా ఎక్కువ తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తన పట్ల ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలి ఏ పాపం ఎరుగని పసిపిల్లలకు చాక్లెట్స్, బిస్కెట్స్ రూపంలో డ్రగ్స్ వారికి చేరుతున్నది ఇలా అలవాటు పడ్డ విద్యార్థులు, యువతలో అనేక మార్పులు వస్తున్నాయి తల్లిదండ్రులను గాని, పెద్దలను గాని, మహిళలను గాని గౌరవించే పరిస్థితి కరువైందన్నారు డ్రగ్స్ కు అలవాటు పడ్డం కారణంగా దొంగతనాలు అలవాటు పడడం డబ్బుల కోసం దాడులకు పాల్పడడం అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా మారి తిరోగమన వైపు వైపు అడుగులు వేస్తున్నారు ఇది ప్రస్తుత సమాజానికి చాలా ప్రమాదకరంగా మారబోతుంది మాదకద్రవ్యాల వాడకం కారణంగా యువత భవిష్యత్తు నిర్వీర్యం అయ్యే ప్రమాదం ఉందని రెవల్యూషనరీ స్టూడెంట్స్ ఫోరం గుర్తించి ఓ యువత డ్రగ్స్ రహిత సమాజం కోసం పాటు పడదాం అనే నినాదంతో యువతను చైతన్యం అభినందనీయం అని మంత్రి అన్నారు. ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి.యం. ఓబులేసు యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో గంజాయి తీవ్ర స్థాయిలో పెరిగి పోయిందన్నారు. కారణంగానే నెల్లూరులో డ్రగ్స్ కు వ్యతిరేకంగా చైతన్య పరుస్తున్న పెంచలయ్యను డ్రగ్స్ ముఠా మర్డర్ చేయడం చూస్తుంటే గంజాయి ఏ స్థాయిలో ఉందో అర్థం అవుతుంది అన్నారు తక్షణమే రాష్ట్రంలో ఉన్న గంజాయి ముఠాలను అరెస్టు చేయాలని వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని యువత భవిష్యత్తును కాపాడాలని కోరారు ఈ నేపథ్యంలోనే ఆర్ఎస్ఎఫ్ రాష్ట్రవ్యాప్త చైతన్య కార్యక్ర మాలకు శ్రీకారం చుడుతుందని వారు తెలిపారు.

### సిబ్యాల ప్రభుత్వ ఏపీ మోడల్ పాఠశాల

# జూనియర్ కళాశాలలను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

- మధ్యాహ్న భోజన పథకాన్ని స్వయంగా భోంచేసి పరిశీలించిన జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్



**అన్నమయ్య బ్యూరో – సూర్య వాస్తవం, డిసెంబర్ 5:** జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ సిబ్యాల లోని ప్రభుత్వ ఏపీ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కళాశాలని ఆకస్మి కంగా సందర్శించి పాఠశాలలో జరుగుతున్న తల్లిద ండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం మెగా పి.టి.ఎం కార్యక్రమాన్ని పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో కలిసి సహబంతి భోజనం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న సమయంలో పిల్లలతో మాట్లాడుతూ... ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల ప్రవర్తించే తీరు ఎలా ఉంది, తరగతులు బాగా జరుగుతున్నాయా లేదా, పాఠశాలలో క్రీడలు, కళలు, సృజనాత్మక కార్యక్రమాలు ఏ విధంగా నిర్వహించ బడుతున్నాయని వివరాలు అడిగి తెలుసుకున్నారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో భోజనం యొక్క నాణ్యతను పరిశీలించి, విద్యార్థులు తీసుకునే ఆహారంపై వారి అభిప్రాయాలను స్వయంగా పిల్లలు, తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్శనలో భాగంగా పాఠశాలలో నిర్వహిస్తున్న పేరెంట్–టీచర్ సమావేశంలో పాల్గొని, విద్యార్థుల విద్యా పురోగతి, హాజరు, అభివృద్ధి, ప్రవర్తన తదితర అంశాలపై తల్లిదండ్రుల అభిప్రా యాలను తెలుసుకున్నారు. ఉపాధ్యాయుల బోధన విధానం, బోధన ప్రభావం, పరీక్షా ఫలితాలపై సమగ్ర సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం తీసుకుంటున్న విద్యా పరిరక్షణ చర్యలు విద్యార్థులకి సక్రమంగా చేరేలా చూడటం ఉపాధ్యాయుల బాధ్యత అని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య పొందేలా అన్ని విభాగాలు సమన్వ యంతో పనిచేయాలన్నారు. పాఠశాల శుభ్రత, మౌలిక వసతుల మెరుగుదలకు ప్రాధాన్యం ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యార్థులు భారత నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తారని, అందుకే విద్యా హక్కు మాత్రమే కాకుండా, సమగ్రాభివృద్ధి హక్కు కూడా వారికి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. విద్యార్థుల మానసిక, శారీరక వికాసం కోసం క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రతి వారం ఏర్పాటు చేసి కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, పాఠశాల ప్రధానాచార్యులు, ఉపాధ్యాయులు పిల్లలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# స్క్రబ్ టైపస్ వ్యాధిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.ఈబి.దేవి



**అనంతపురం వైద్యం – సూర్య వాస్తవం, డిసెంబర్ 05 :** రాష్ట్రంలో కొన్ని జిల్లాలలో స్క్రబ్ టైపస్ కేసులు నమోదవుతున్న కారణంగా జిల్లాలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, కొన్ని జాగ్రత్తలు పాటించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.ఈబి.దేవి ఒక ప్రకటనలో సూచించారు. – స్క్రబ్ టైపస్ వ్యాధి ముఖ్యంగా రికెట్సియా అను బ్యాక్టీరియా (సూక్ష్మ క్రిమి) వలన వస్తుందని, ఈ బ్యాక్టీరియా మైట్స్ (పిడుదులు, చిడుములు) లో ఉంటుందని, ఈ వ్యాధి లక్షణాలలో తీవ్ర తలనొప్పి, జ్వరము, తీవ్ర వంటి నొప్పులు ఉంటాయని, శరీరము మీద దద్దుర్లు, కళ్ళకలక వంటి లక్షణములు ఉంటాయని, చర్మముపై మైట్ లార్వా కుట్టినచోట నొక్కబడినట్లు ఎర్రటిపుండు ఏర్పడి నల్లని పెచ్చులతో కూడి ఉంటుందని, ఈ వ్యాధి మనిషి నుండి మనిషికి వ్యాపించదని తెలిపారు. అలాగే మనము తీసుకోవలసిన జాగ్రత్తలలో ముఖ్యంగా మనం నివసించు ప్రాంతాలలో ఎలుకలు, చుంచు చిట్టి ఎలుకలు, పందికొక్కులను నిర్మూలించాలని, ఎలుకలపై నివసించు మైట్స్ కు సంబంధించిన లార్వాలు, నేల గడ్డి ఎందు ఉండునని, ఎలుకలు సంచరించు ప్రాంతముల యందు నేలపై, గడ్డిపై నిద్రించుట, కూర్చొనుట చేయరాదని, ఇళ్ల చుట్టూ ప్రక్కల నున్న, గడ్డి గుబుర్లను తొలగించి కన్నములు పూడ్చవలెనని, ఈ స్క్రబ్ టైఫస్ వ్యాధి ప్రారంభ దశలో గుర్తిస్తే సులభంగా నయమవుతుందని తెలిపారు. ఈ లక్షణాలు కనపడిన వెంటనే సమీప పి.హెచ్.సి, సి.హెచ్.సి సెంటర్లను సంప్రదించాలన్నారు. ఎలిసా రాపిడ్ టెస్టులు అందుబాటులో ఉంచడం డాక్సీ సైక్లిన్, అజిత్రోమైసిన్ నిల్వలు సమీక్షించి అందుబాటులో ఉంచడం, పాజిటివ్ కేసులు నమోదైన ప్రాంతాల్లో తక్షణమే నివారణ చర్యలు చేపట్టాలని వైద్యాధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అలాగే పాఠశాలలు, హాస్టల్లో, గ్రామసభల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, సచివాలయాల్లో కలిసి, ఇండ్ల చుట్టూ పొదలు తొలగించే కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఇళ్ల చుట్టూ ఉన్న పొదలు, గడ్డి చెత్త ముక్కలను తొలగించాలని, పొదలు, గడ్డి ప్రాంతాల్లో పనిచేసేటప్పుడు ఫుల్ స్లీవ్ బట్టలు ధరించాలని, నేలపై నేరుగా కూర్చోకూడదు, పడుకోకూడదు, పిల్లలు వృద్ధులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పై జాగ్రత్తలు పాటిస్తూ ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, ప్రస్తుతం అనంతపురం జిల్లాలో ఎటువంటి స్క్రబ్ టైపస్ కేసులు నమోదు కాలేదని ఒక ప్రకటనలో తెలిపారు.

## వివాహ వేడుకల్లో తులసి రెడ్డి

**వేంపల్లి – సూర్య వాస్తవం, డిసెంబర్ 5 :** పులివెందుల చెన్నారెడ్డి కాలనీకి చెందిన త్యాగరాజు దంపతుల కుమారుడు నితీష్ రాజు వివాహం మోనీ థెరీసాతో పులివెందుల సిఎస్ఐ టౌన్ చర్చిలో ,రిసెప్షన్ శ్రీకర్ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం వైభవంగా జరిగింది. రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, తోపిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, చిన్న కోట్ల నాగరాజు, నామా వినయ్ నూతన వధూ వరులను ఆశీర్వదించారు. ఈసందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ మానవ సంబంధాలలో భార్యాభర్తల బంధం పవిత్రమైనదని, దీనికి పెళ్లి చట్టబద్ధత ,సామాజిక భద్రత కల్పిస్తుందని అన్నారు.



## తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు





**గుత్తి – సూర్య వాస్తవం, డిసెంబర్ 5:** గుత్తి పట్టణం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాలు మేరకు గుత్తి పట్టణం కర్నూల్ రోడ్‌లో ఉండేటి గర్ల్స్ హై స్కూల్, ఏపీ మోడల్ స్కూల్ నందు ఏర్పాటు చేసిన విద్యా శాఖ ద్వారా నిర్వహిస్తున్న మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా గుత్తి టౌన్ మోడల్ స్కూల్, కాలేజిలో, జిల్లా బాలికల హై స్కూల్ యందు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన గుంత కల్లు నియోజకవర్గం ఎంఎల్‌ఏ గుమ్మనూరు జయరాం, అనంతపురం జిల్లా పార్లమెంట్ అధ్యక్షులు, రాష్ట్ర కార్మిక సంక్షేమ శాఖ బోర్డు చైర్మన్ వెంకటశివుడు యాదవ్, మున్సిపల్ కమీషనర్ బి.జబ్బార్ మి యా,గుత్తి మండల టిడిపి ఇన్ ఛార్జ్ గుమ్మనూరు ఈశ్వర్,మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ ప్రశస్త కుమారి, బాలికల హై స్కూల్ ప్రిన్సిపల్ సుంకన్న,ప్రభుత్వ హాస్పిటల్ కమిటీ సభ్యులు చికెన్ శీనా, టి.డి.పి నాయకులు దిల్ కాసీ నా, మోడల్ స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ పవన్ యాదవ్, బాలికల హైస్కూల్ ఛైర్మెన్ రాము పాల్గొన్నారు. ఈ సం దర్భంగా విద్యార్థులు రేపటి భ విష్యత్తుకు మూలాధారం అయినందున వారు మంచి నడవడిక తో తమ పాఠశాలలకు,ఉపాధ్యాయ ములకు,తల్లి తండ్రులకు మంచి పేరు తీసుకువచ్చి భవిష్యత్తులో మంచి స్థాయిలో ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిఓఈఓ, గుత్తి గర్ల్స్ హైస్కూల్ హెచ్ ఎం,స్కూ ల్ సిబ్బంది స్కూల్ పిల్లల తల్లితం డ్రులు అలాగే గుత్తి పట్టణం, మండల ఎన్‌డిఏ కూటమి నాయకులు కార్యకర్తలు, అనుబంధ కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

## అర్ధరాత్రి తలుపు తట్టినా.. మీ వెంటే వస్తా

- కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ నాయకుల భరోసా



**కదిరి – సూర్య వాస్తవం, డిసెంబర్ 5:** నవంబర్ తేదీన కదిరి కాంగ్రెస్ పార్టీలో జరిగిన సంఘటన కు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ లింగం శెట్టి ఈశ్వరయ్య కదిరి కాంగ్రెస్ పార్టీ నాయకులకు షో కాజ్ నోటీసులు జారీ చేయగా సదరు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఏపీ పీసీసీ ఆర్గనైజ్ సెక్రెటరీ కే ఇందాదుల్లా ఖాన్ , పిటిసి ప్రధాన కార్యదర్శి పి ఎస్ అహ్మద్ హుసే న్, శ్రీ సత్య సాయి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మోహన్‌గాంధీ , శ్రీసత్య సాయి జిల్లా మైనార్టీ విభాగం అధ్యక్షులు కుదాబకష బీసీ సంఘం నాయకులు నచ్చు బాలకృష్ణ యాదవ్,వాటికి వివరణ ఇస్తూ వినతి పత్రం ద్వారా క్రమశిక్షణ సంఘం నాయకులకు తెలియజేశారు ,ఈ వివరణ ఈ సందర్భంగా ఇందాదుల్లా ఖాన్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోసం కార్యకర్తల కోసం, నాయకుల కోసం నిరంతరం ఏ సమస్య వచ్చినా అర్ధరాత్రి తలుపు తట్టినా మీకోసం నేను వస్తాను అని వాగ్దానం చేశారు అనంతరం పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించి వారికి భరోసా ఇచ్చారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు , పాల్గొన్నారు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## అట్టహాసంగా మెగా పేరెంట్స్ టీచర్స్ 3.0 సమావేశం





**వేంపల్లి –సూర్య వాస్తవం, డిసెంబర్ 5:** తలిశెట్టి సుబ్రహ్మణ్యం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల వేంపల్లి నందు మెగా పేరెంట్స్ టీచర్స్ 3.0 సమావేశాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసుల రెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాఠశాల కమిటీ ఛైర్మన్ వల్లెపు బుజ్జి హాజరయ్యారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రధానోపాధ్యా యులు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని, ఆ అవకాశాలను విద్యార్థులు మరియు తల్లిదండ్రులు చక్కగా ఉపయోగించుకొని తమ పిల్లల్ని మంచి ప్రయోజ కులుగా ఎదిగేలా కృషి చేయాలని కోరారు. ప్రతి విద్యార్థి చక్కగా చదువుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రతి విద్యార్థికి సంవత్సరానికి 15 వేల రూపాయలు చొప్పున ఎంతమంది పిల్లలు ఉన్నా అంతమందికి తల్లికి వందనం కింద సహాయం అంది స్తోందని అంతేకాకుండా విద్యా కానుక కింద అన్ని రకాల వసతులు సమకూరు స్తోందని,, ఆకలి బాధలు లేకుండా డొక్కా సీతమ్మ పేరుతో రుచికరమైన సన్నబియ్యంతో కూడిన మధ్యాహ్న భోజనాన్ని అందిస్తోందని, విద్యార్థులకు ఆర్వో ప్లాంట్ ద్వారా ప్యూరిఫైడ్ వాటర్ కూడా అందిస్తోందని, ఐఎఫ్‌బి ప్యానల్ బోర్డ్స్ ద్వారా టెక్నాలజీని ఉపయోగించుకుంటూ విద్యాబోధనకు సులువైన మార్గాన్ని ఏర్పాటు చేసిందని, వివిధ రకాల పోటీల ద్వారా విద్యార్థులలో దాగిన సృజనాత్మకతను వెలికి తీసి వారిని ప్రోత్సహిస్తోందని ఇలాంటి వసతులన్నీ విద్యార్థులు చక్కగా ఉపయోగించుకొని భావి భారత పౌరులుగా ఎదగాలని అందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అందరి సహకారం తప్పక ఉండాలని కోరారు.

## విద్యార్ధుల ప్రతిభతో

# మెరుస్తున్న కనేకల్ జూనియర్ కళాశాల

**కనేకల్– సూర్య వాస్తవం, డిసెంబర్ 5 :** కనేకల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం మెగా పేరెంట్స్–టీచర్స్ డే కార్యక్రమం శోభాయమానంగా జరిగింది. కళాశాల ప్రిన్సిపల్ ఆంజనేయులు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి తహసిల్దార్ బ్రహ్మయ్య, ఎంపీడీవో విజయసింహ, ఎంఈఓ లక్ష్మన్న, ఏఎస్ఐ శంకర్ రెడ్డి, ఉప్పర కార్పొరేషన్ అధ్యక్షుడు ఆనంద్ రాజులు, బిటి రమేష్, రైస్ మిల్ చంద్ర ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రిన్సిపల్ ఆంజనేయులు, విద్యార్థుల క్రమశిక్షణతో కూడిన విద్యా భ్యాసమే కళాశాల అభివృద్ధికి పునాది అని పేర్కొన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి ఎన్నో మంది ఉన్నత స్థాయిలకు ఎదిగి మంచి గుర్తింపు తెచ్చుకున్నారని గుర్తుచేశారు. ఇటీవల జిల్లా స్థాయి 'సైనింగ్ స్టార్' పోటీల్లో హెచ్ఈసి విభాగానికి చెందిన విద్యార్థిని పి ఖాజాబని జిల్లా టాపర్‌గా నిలవడం గర్వకా




రణమని చెప్పారు. కలెక్టర్ చేతుల మీదుగా ఆమె రూ. 20,000 నగదు బహుమతి, ప్రశంసాపత్రం అందుకోవడం కళాశాల ప్రతిష్ఠనుమరింత పెంచిందని తెలిపారు.తహసిల్దార్ బ్రహ్మయ్య, ఎంపీడీవో విజయ సింహ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివి ఉన్నత స్థానాలను సాధించిన ఉదాహరణలు ఎన్నో ఉన్నాయని, విద్యార్థులు తమ భవిష్యత్తు కోసం చదువును అత్యంత ప్రాధాన్యంగా చూడాలని సూచించారు. మొబైల్ ఫోన్లు, ఆన్‌లైన్ గేమ్స్‌కు అలవాటు పడితే చదువుపై దృష్టి చెదరుతుందని, వాటి వినియోగాన్ని నియంత్రించాలని సూచించారు. అలాగే బాల్యవివాహాలపై అవగాహనతో పాటు అమ్మాయిల భద్రత, ఆత్మరక్షణపై విద్యార్థులకు విలువైన సూచనలు చేశారు.కార్యక్రమంలో విద్యార్థినులు ప్రదర్శించిన కరాటే స్వీయరక్షణ కళలు సభలోని ప్రతి ఒక్కరి ప్రశంసలు అందుకున్నాయి. చివరగా వీఆర్వో పవన్, అధ్యాపకులు రామాంజనేయులు, వెంకటేశులు, రవికుమార్‌తో పాటు తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## పేరెంట్స్-టీచర్స్ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే కందికుంట



**తనకల్లు – సూర్య వాస్తవం, డిసెంబర్ 5:** మండల పరిధిలో సిజి ప్రాజెక్ట్ ట్రైబల్ గురుకుల రెసిడెన్షియల్ బాలికల పాఠశాలలో మెగా పిటిఎమ్ సమావేశంలో తెదేపా శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ పాల్గొన్నారు. విద్యార్థినిలు భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యతను ప్రస్తుత ప్రభుత్వం చిత్తశుద్ధితో అమలు చేస్తోందని పేర్కొన్నారు. గురుకుల బాలికల పాఠశాలలో జరిగిన పేరెంట్స్–టీచర్స్ మీటింగ్‌లో మాట్లాడుతూ గత ఐదేళ్ల పాలనలో విద్యా వ్యవస్థ కుంటుపడిందని, కానీ నేడు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడు, మంత్రినారా లోకేష్ కృషితో ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ దీటుగా తయారవు తున్నాయని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి వల్లే పేద విద్యార్థులకు కూడా కార్పొరేట్ స్థాయి విద్య అందుతోంది. విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేసి, విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా కల్పిస్తున్న ప్రభుత్వం మనది. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పర్యవేక్షణలో ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారుతున్నాయి. గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన పాఠశాలలను నేడు అన్ని వసతులతో తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. గత ఐదేళ్లలో విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించారు. నాడు నిధులు లేక, వసతులు లేక విద్యార్థులు ఇబ్బంది పడ్డారు. కానీ నేడు ఎన్డీయే ప్రభుత్వం వచ్చాక పాఠశాలలకు మహర్దశ పట్టిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఎమ్మెస్ పార్థసారథి మండల కన్వీనర్ తోటి రెడ్డి శేఖర్ రెడ్డి విద్యార్థినుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా మెగా పేరెంట్స్-టీచర్స్ దినోత్సవం










**గాండ్లపెంట– సూర్య వాస్తవం, డిసెంబర్ 5 :** మండలంలోని అన్ని పాఠశాలల్లో శుక్రవారం మెగా పేరెంట్స్–టీచర్స్ దినోత్సవాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో మండలాధికారులు, ఉపా ధ్యాయులు, తల్లిదండ్రులు విస్తృతంగా పాల్గొన్నారు. విద్యార్థుల ప్రగతిపత్రాలను పరిశీలించిన తల్లిదండ్రులు వాటిపై సంతకాలు చేసి, తమ పిల్లల విద్యా ప్రతిభ, పురోగతి గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసు కున్నారు. పాఠశాలల్లో ఏర్పాటు చేసిన స్టాళ్లు, సైన్స్ ఎగ్జిబిషన్ తల్లిద ంద్రులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమం లో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు, బాల్య వివాహాల నిర్మూలనపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ రాజేంద్ర రెడ్డి, తహసీల్దార్ బాబురావు, ఎంపీడీవో రామకృష్ణ, ఎంఈఓ కృష్ణా నాయక్, గాండ్లపెంట జెడ్‌పిహెచ్ఎస్ హెచ్ఎం ప్రసాద్, కేజీబీవీ ప్రిన్సిపాల్ దుర్గ, హెచ్ఎం సరళతో పాటు స్కూల్ కమిటీ చైర్మన్లు, సభ్యులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల పాత్ర కీలకం...

**- తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో పేర్కొన్న ఉపాధ్యాయులు...**




**సింహాద్రిపురం– సూర్య వాస్తవం, డిసెంబర్ 5 :** సింహాద్రిపురం మోడల్ ప్రైమరీ స్కూల్‌లో తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం శుక్రవారం ప్రధానోపాధ్యాయులు రామ సుబ్బారెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమిష్టి కృషితో నే పిల్లల భవిష్యత్తు ముడిపడి ఉంటుందని పేర్కొన్నారు. తల్లిదండ్రుల సహకారమే మా బలం మీ ప్రోత్సా హమే మీ పిల్లల విజయానికి సోపానం. పిల్లలలో సామర్థ్యాలు సాధించడం నైతిక విలువలు పెంపొం దించడం కేవలం ఉపాధ్యాయుల వల్ల మాత్రమే సాధ్యపడదు ఇది మనందరి బాధ్యత దీనికి మీ పర్యవేక్షణ ప్రమేయం సహకారం ఎంతో అవసరం అని పేర్కొన్నారు .పిల్లల భవిష్యత్తు కోసం మనం అన్ని విధాల కలిసి నడిస్తే అసాధ్యం కూడా సుసాధ్యమవుతుందన్నారు. విద్య ఫలితాలు మెరుగుపడితే ఆ విషయం మనందరిదే అని తల్లిదండ్రులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయులు రామ సుబ్బారెడ్డి ఉపాధ్యాయులు అశ్వత్ రెడ్డి, రాజేశ్వరి, యాస్మిన్,లక్ష్మి ,అమర్నాథ్ రెడ్డి విద్యా కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ , ధాత రామ్మోహన్ రెడ్డి తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## అయ్యప్ప, శివ మాల భక్తులకు బిక్ష ఏర్పాటు

**- శివ భక్తులు ఆకుల సురేష్, వరలక్ష్మి దంపతులు**

**వేంపల్లె– సూర్య వాస్తవం, డిసెంబర్ 05:** అయ్యప్ప మాల, శివమాల ధారణ చేసే భక్తులు నిరాహార దీక్షలు, ఆచారాలు, నియమాలను పాటిస్తూ తమ జీవితాల్లో ఆధ్యాత్మికతకు ప్రాధాన్యం ఇస్తారు. అలాంటి భక్తులకు సేవ చేయడం మహా భాగ్యమని శివ భక్తులు ఆకుల సురేష్, వరలక్ష్మి దంపతులు పేర్కొన్నారు. వేంపల్లె మండలంలోని చింతలమడుగు పల్లి సమీపంలోని జగనన్న కాలనీలో అయ్యప్ప భక్తులకు, శివ మాల భక్తులకు పెద్ద ఎత్తున బిక్ష ఏర్పాటు చేశారు. భక్తులకు పండ్లు, ఫలహారాలు అందించారు. గురుస్వాముల ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు, నైవేద్యాలు నిర్వహించారు. అయ్యప్ప స్వాములు భక్తి పాటలు పాడుతూ పరవశించిపోయారు. కాలనీ అంతా అయ్యప్ప భక్తి పాటలతో మార్మోగిపోయింది. అనంతరం ఆకుల సురేష్, వరలక్ష్మి దంపతులు మాట్లాడుతూ అయ్యప్ప మాల, శివ మాల ధరించే భక్తులు 41 రోజుల పాటు దీక్షలో ఎంతో నియమ నిష్ఠలతో ఉంటారని , అటువంటి భక్తులకు సేవ చేయడం ఎంతో పుణ్య కార్యమని తెలిపారు. భక్తులకు సేవ చేయడం అంటే భగవంతునికి సేవ చేసినట్లే నని వారు తెలిపారు. ప్రతి ఒక్కరూ కూడా భక్తి భావంతో మెలగాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప, శివ మాల భక్తులతో పాటు కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు.





## మానవ జీవితానికి జ్ఞానం నింపే వారే నిజమైన గురువు






**పామిడి – సూర్య వాస్తవం, డిసెంబర్ 5:** మానవ జీవితంలో అంధకారంలో కూరుకొని పోయిన జీవితాల్లో ఆధ్యాత్మిక చింతన, యోగాలతో జ్ఞానం నింపేవారే నిజమైన గురువని దత్త మహాయోగ పీఠం పిఠాధిపతి సురేంద్ర మహారాజ్ అన్నారు. పామిడి లోని దత్త మహాయోగ పీఠం ఆధ్వర్యంలో గత తొమ్మిది రోజులు గా నిర్వహించిన దత్త నవరాత్రి ముగింపు ఉత్సవాల ముగింపు కార్యక్రమంలో భక్తులను ఉద్దేశించి అయన పైవిధంగా అన్నారు.శుక్రవారం బి కె కల్యాణ మండపంలో నిర్వహించిన సమావేశంలో అనంతపురం చిన్మాయమిషన్ స్వామీజీ ఆత్మవిధనంద ప్రొఫెసర్ సి ఎస్ రాయుడు ఆధ్యాత్మిక ఉపన్యాసం చేశారు తోలుత జ్యోతి ప్రజ్వలన చేశారు. సత్య నారాయణ, అశ్వర్ధ నారాయణ ప్రశాంగించారు.సంస్కృతికోత్సవల్లో భాగంగా నాగశాన్విక, స్నిగ్ధ రాయభరత నాట్యం ప్రదర్శించగా ప్రొద్దుటూరు అన్నమయ్య ట్రస్ట్ గాయత్రి ఆధ్వర్యంలో నంద్యాల కళాకారులు అన్నమయ్య కీర్తనలకు అనుగుణంగ కోలాట ప్రదర్శన చేశారు. ఉదయం తొమ్మిది గంటల నుండీ దత్త పదుకలను పల్లకి లో ఉంచి మంగళ వాయిద్యాలతో, భజనలతో, కోలాటలతో దత్తపీఠం నుండీ కల్యాణ మంటపం వరకు ఊరేగింపు చేశారు. దత్త జననం సూచికగా తొట్లో త్సవం చేశారు కళాకారులకు వక్తలకు సురేంద్ర మహారాజ్ సన్మానం చేశారు.

## పత్తికొండకు గుంతల పోటు

**- రోడ్డు మధ్యలో ఇరుక్కున్న లారీ...!**

**- గంట మేర నిలిచిన రాకపోకలు..... ఇబ్బందుల్లో స్థానికులు**

**- అధికారులు పట్టించుకోండి.... స్థానికులు వేడుకోలు...!**






**పత్తికొండ టౌన్ – సూర్య వాస్తవం :** పత్తికొండ పట్టణంలోని స్థానిక ఆదోని రోడ్డు వద్ద.. రోడ్డు మధ్యలో పెద్ద లారీ ఇరుక్కుపోయాయి. దీంతో ఆదోని, పత్తికొండ వైపు రాకపోకలు నిలిచిపోయాయి.శుక్రవారం నాడు మధ్యాహ్నం 12 గంటల సమయంలో హైదరాబాద్ నుంచి ఆదోని వైపు వస్తున్న లారీ స్థానిక సిపిఐ కొట్టాల సెంటర్‌లోస్థానిక సిపిఐ కొట్టాల రోడ్డు దెగ్గర ఉన్న గుంతలో ఇరుక్కుపోయింది. దీంతో పూర్తిస్థాయిలో రాకపోకలు స్తంభించిపోయాయి. హైదరాబాద్ నుంచి బళ్లారి వెళ్లే మరొక మార్గం లోని ఆలార్ దిన్నే బ్రిడ్జి రోడ్డు మూసివేయడంతో అందులోను భారీ లోడ్లకు తోడు గుంతల రోడ్డు కావడంతో వాహనాలు దిగబడుతున్నాయని గతంలో కూడా అనేకమార్లు వాహనాలు ఇలా గుంతలో ఇరుక్కున్నాయని స్థానికులు చెబుతున్నారు. ఈ సమస్యను పరిష్కరించాలని అధికారులు పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు

## ప్రభుత్వ కళాశాలలో మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశం

**- ఘనంగా నిర్వహించిన కళాశాల అధ్యాపకులు**

**తనకల్లు – సూర్య వాస్తవం, డిసెంబర్ 5:** మండల కేంద్రంలోని ప్రభుత్వ గోవింద నరసింహారెడ్డి జూనియర్ కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు మంచి క్రమశిక్షణతో విద్య బోధన అందించుచున్నారు. కళాశాల అధ్యాపకులు యూనిటీగా ఉండి కార్పొరేట్ కాలేజీలకు భిన్నంగా విద్యార్థిని విద్యార్థుల పట్ల మంచి బోధనా అందిస్తూ కళాశాలకు మంచి మార్కులతో ఫలితాలు తేవాలని పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల పాత్ర కీలకం. తల్లిదండ్రుల ఉపాధ్యా యుల ఆత్మీయ సమావేశంలో పేర్కొన్న కళాశాల విద్యార్థుల తల్లిదండ్రులు అధ్యాపకులు. ఆత్మీయ సమావేశం శుక్ర వారం నాడు నిర్వహించారు .ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమిష్టి కృషితో నే పిల్లల భవిష్యత్తు ముడిపడి ఉంటుందని పేర్కొన్నారు. తల్లిదండ్రుల సహకారమే మా బలం మీ ప్రోత్సాహంమే మీ పిల్లల విజయానికి సోపానం . పిల్లలలో సామర్థ్యాలు సాధించడం నైతిక విలువలు పెంపొందించడం కేవలం ఉపాధ్యాయుల వల్ల మాత్రమే సాధ్యపడదు ఇది మనందరి బాధ్యత దీనికి మీ పర్యవేక్షణ ప్రమేయం సహకారం ఎంతో అవసరమని పాల్గొన్నారు.



## విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలంటే

# అటు తల్లిదండ్రులు, ఇటు ఉపాధ్యాయుల పాత్ర అవసరం

### - డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి



**వేంపల్లి - సూర్య వాస్తవం, డిసెంబర్ 5:** విద్యార్థినీ విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోపించాలంటే అటు తల్లిదండ్రుల పాత్ర ,ఇటు ఉపాధ్యాయుల పాత్ర ఎంతో అవసరమని రాజ్యసభ మాజీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి అన్నారు. శుక్రవారం వేంపల్లి నారాయణరెడ్డి విద్యా సంస్థలో, ఉర్దూగురుకుల బాలికల పాఠశాలలో తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమావేశంలో ముఖ్య అతిథిగా తులసిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ 2009 నాటి విద్యా హక్కు చట్ట ప్రకారం, 2020 నాటి నూతన విద్యా విధానం ప్రకారము విద్యార్థుల ఎదుగుదలలో ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల పాత్ర ఎంతో ఉంటుందని ,అందుకోసం తరచూ తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం ఏర్పాటు చేయాలని స్పష్టంగా చెప్పబడింది ,అందుకోసం ప్రభుత్వం మెగా పేరెంట్స్, టీచర్స్ మీట్ ఏర్పాటు చేసిందన్నారు. విద్యార్థి దశ ఎంతో ముఖ్యమైనదని ,ఆ వయసులో ఎటువంటి గుణాలు ఏర్పడి అలవాటయితే అవి జీవితాంతం కొనసాగుతాయని, అందుకోసం విద్యార్థి దశలోనే మంచి అలవాట్లు వచ్చేటట్లు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు కృషి చేయాలన్నారు. విద్యార్థులపై ఫోన్ల ప్రభావం, స్నేహితుల ప్రభావం ,కొన్నిచోట్ల డ్రగ్స్ , గంజాయి ప్రభావము ఉంటుందన్నారు .మంచి స్నేహితుడు దొరికితే మంచిగా, చెట్టు స్నేహితుడు దొరికితే చెడ్డగా తయారవుతాడు అన్నారు. విద్యార్థి దశలో సెల్ ఫోన్ల అవసరం ఉండదు అన్నారు. భారతంలో దుర్యోధనుడు దుష్టుడిగా తయారయ్యేటందుకు అతని తండ్రి ధృతరాష్ట్రుడు, గురువు ద్రోణాచార్యుడు కారణ మన్నారు. చత్రపతి శివాజీ వీరుడుగా, దేశభక్తుడిగా తయారయ్యేటందుకు తల్లి జిజియాబాయి, గురువు సమర్ధ రామదాసు కారణమన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణరెడ్డి విద్యాసంస్థల కరస్పాండెంట్ నారాయణరెడ్డి, పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉర్దూ పాఠశాలలో ప్రిన్సిపాల్ సుగుణమ్మ ,జాయింట్ సెక్రెటరీ ఉభయతుల్లా ,స్కూల్ కమిటీ చైర్మన్ జయ నాయక్, వైస్ చైర్మన్ కుమారి ,కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, తోపిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి ,చిన్నకోట్ల నాగరాజు, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా మార్కెట్ యాడ్ కమిటీ

# చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్ల ప్రమాణ స్వీకారం

- కదిరి పట్టణంలోని మార్కెట్ యార్డ్‌లో కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ సమక్షంలో ప్రమాణస్వీకారం..
- బాధ్యతగా పనిచేసి, రైతుల సంక్షేమానికి పాటుపడండి.. - ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్





**కదిరి - సూర్యవాస్తవం, డిసెంబర్ 5:** నూతనంగా ఎన్నికైన మార్కెట్ యార్డ్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్, డైరెక్టర్ లు, బాధ్యతగా పనిచేయాలని శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ తెలిపారు. నూతనంగా నియ మింపబడిన కదిరి మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా అనసూయమ్మ, వైస్ చైర్మన్ కొమ్మినేని గంగయ్య నాయుడు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కమిటి సభ్యులు శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ సమక్షంలో ప్రమాణస్వీకారం చేశారు ఈ సందర్భంగా అనంతరం ఎమ్మెల్యే కందికుంట మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి మార్కెట్ యాడ్ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేయాలని తెలిపారు. పార్టీకి కష్టపడ్డ ప్రతి నాయకుడికి కార్యకర్తకు న్యాయం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆహుడా ఛైర్మన్ వరుణ్, కడప జిల్లా జన సేన నాయకులు సుంకర శ్రీనివాస్,కదిరి జన సేన సమన్వయకర్త భైరవ ప్రసాద్, బిజెపి మాజీ శాసన సభ్యులు ఎమ్మెస్ పార్థసారథి, నియోజకవర్గ కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గ్రామీణ పరిపాలనకు నూతన దిశగా

# డివిజనల్ డెవలప్మెంట్ కార్యాలయాలు

### - ఏఎంసీ ఛైర్మన్ ఉయ్యాల ప్రవీణ్



**నాయుడుపేట- సూర్య వాస్తవం, డిసెంబర్ 05:** గ్రామీణాభివృద్ధికి మరింత వేగం చేకూర్చే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన డివిజనల్ డెవలప్మెంట్ కార్యాలయాలు (డీడీవో) పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేయనున్నాయని నాయుడుపేట ఏఎంసీ చైర్మన్, జనసేన పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఉయ్యాల ప్రవీణ్ తెలిపారు. శుక్రవారం నాయుడుపేట పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహకారంతో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గురువారం వర్చువల్‌గా రాష్ట్రవ్యాప్తంగా 77 డివిజనల్ డెవలప్మెంట్ కార్యాలయాలను ప్రారంభించినట్లు ప్రవీణ్ వివరించారు. చిత్తూరు డీడీవో కార్యాలయాన్ని పవన్ కళ్యాణ్ ప్రత్యక్షంగా ప్రారంభించారని చెప్పారు. గత అనేక ఏళ్లుగా నిలిచిపోయిన పంచాయతీరాజ్ శాఖ పదోన్నతులను ప్రస్తుత కూటమి ప్రభుత్వం పారదర్శకంగా నిర్వహించడం ఉద్యోగుల్లో ఆనందాన్ని కలిగించినట్లు తెలిపారు. పంచాయతీల్లో శానిటేషన్, తాగునీరు, ఆస్తుల రక్షణతో పాటు గ్రామీణ సమస్యలు డీడీవో కార్యాలయాల ద్వారా త్వరితగతిన పరిష్కారం కానున్నాయని ప్రవీణ్ అభిప్రాయపడ్డారు. వైసీపీ పాలనలో పంచాయతీలకు అన్యాయం జరిగిందని, బ్లీచింగ్ వంటి ప్రాథమిక అవసరాలకు సైతం నిధులు కరువయ్యాయని విమర్శించారు. గాంధీజీ కలల గ్రామ స్వరాజ్యాన్ని అందించే దిశగా ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రోత్సాహంతో పంచాయతీరాజ్ శాఖలో మంచి సంస్కరణలు అమలు అవుతున్నాయని అన్నారు. డీడీవో కార్యాలయాలు గ్రామీణ ప్రజలకు మినీ కలెక్టరేట్‌లా సేవలు అందిస్తాయని ప్రవీణ్ వివరించారు. సూళ్లూరుపేట నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు అట్ల కృష్ణారావు, గిండి సతీష్, బాలిశెట్టి తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులు

# ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం





**వేంపల్లి - సూర్య వాస్తవం, డిసెంబర్ 5 :** వేంపల్లి లోని ఉర్దూ స్కూల్‌లో ( పిటి ఎం 3.0) కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ ఎస్ఎండి షబ్బీర్, తెలుగు నాడు స్టూడెంట్ ఫెడరేషన్ ( టీఎన్ఎస్ఎఫ్ ) వేంపల్లి మండల అధ్యక్షుడు ఎస్.యాసిన్, హాజరయ్యారు.

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి స్టేట్ ఫైనాన్స్ మాజీ డైరెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఆ అవకాశాలను విద్యార్థులు మరియు తల్లిదండ్రులు చక్కగా ఉపయో గించుకొని తమ పిల్లల్ని మంచి ప్రయోజకులుగా ఎదిగేల కృషి చేయాలని తెలిపారు ప్రతి విద్యార్థి చురుకుగా చదువుకోవాలని ఉద్దేశంతో ప్రభుత్వం ప్రతి విద్యార్థికి సంవత్సరానికి రూ.15వేలు చొప్పున ఎంతమంది పిల్లలు ఉన్న అంతమందికి తల్లికి వందనం కింద సహాయం చేస్తుందని అంతేకాకుండా విద్యా కానుక కింద అన్ని రంగాల వసతులు సమకూ స్తుందని అలాగే ఆకలి బాధ లేకుండా బొక్క సీతమ్మ పేరుతో రుచికరమైన సన్నబియ్యంతో కూడిన మధ్యాహ్న భోజనాన్ని అందిస్తుందని తెలుగు విద్యార్థులు చదువుతోపాటు ఆటలలో వివిధ రకాల పోటీల ద్వారా విద్యార్థులలో దాగిన సృజనాత్మ కథను వెలికి తీసి వారికి ప్రోత్సహిస్తుందని ఇలాంటి వసతులు అన్ని విద్యార్థులకు చక్కగా ఉపయోగించు కోవాలని భావి భారత పౌరులుగా ఎదగాలని అందుకు తల్లిదండ్రులు మరియు అధ్యాపకులు అందరూ సహకారం తప్పక ఉండాలని ఈ అందుకు తల్లిదండ్రులు, అధ్యాపకులు అందరూ సహకారం తప్పక ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మహబూబ్ షరీఫ్, భాస్కర్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులు హాజరయ్యారు.

# సూపర్ ఎస్పీ సార్....!

## - మీ మొబైల్ - మీ ఇంటికి"

## కొనసాగుతోన్న మొబైల్ ఫోన్ల పంపిణీ





**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం, డిసెంబర్ 5 :** జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు అనంతపురం పోలీస్ శాఖ చేపట్టిన "మీ మొబైల్ - మీ ఇంటికి" సేవ కార్యక్రమం జిల్లాలో రెండవ రోజు విజయవంతంగా కొనసాగుతోంది. ప్రజల భద్రత, కనెక్టివిటీ, కమ్యూనికేషన్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రారంభించిన ఈ ప్రత్యేక కార్యక్రమంలో ప్రజలు పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లు వారి ఇళ్ల వద్దకే వెళ్లి ఇస్తున్నారు పోలీసులు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ....ప్రజల అవసరాలను గుర్తించి, వారికి సులభతరం చేసే విధంగా పోలీస్ శాఖ పనిచేస్తోంది. కమ్యూనికేషన్ అందుబాటులో ఉండటం భద్రతకు, అత్యవసర పరిస్థితుల్లో సమాచార పరస్పరానికి ఎంతో కీలకం. మీ మొబైల్ - మీ ఇంటికి కార్యక్రమం ద్వారా బాధిత ప్రజలకు అందజేయడం మా లక్ష్యం" అని తెలిపారు. రెండవ రోజు నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కేంద్రంతో పాటు మండల కేంద్రాలు, పట్టణాలు, గ్రామాలను సందర్శించిన విలేజ్ పోలీస్ ఆఫీసర్లు సెల్ ఫోన్లు పోగొట్టుకున్న బాధిత ప్రజలకు మొబైల్ ఫోన్లను అందజేశారు. ప్రజలకు దగ్గరగా ఉంటూ సేవ చేయాలనే భావనతో పోలీస్ శాఖ ఈ కార్యక్రమాన్ని అత్యంత సమగ్రంగా అమలు చేస్తోందన్నారు.

# పత్రాలు లేని వాహనాలపై ఉక్కుపాదం

## - నాయుడుపేట ఎస్ఐ ఆదిలక్ష్మి





**నాయుడుపేట- సూర్య వాస్తవం, డిసెంబర్ 05:** తిరుపతి జిల్లా నాయుడుపేట-శ్రీకాళహస్తి ప్రధాన రహదారిపై పత్రాలు లేని వాహనాలపై ఉక్కుపాదం మోపారు. ట్రాఫిక్ క్రమశిక్షణను బలోపేతం చేయడానికి నాయుడుపేట ఎస్ఐ ఆదిలక్ష్మి శుక్రవారం సాయంత్రం నిర్వహించిన ప్రత్యేక తనిఖీలను నిర్వహించారు.

ఎస్ఐ ఆదిలక్ష్మి ఆధ్వర్యంలో ఎస్ఐ భానుప్రసన్న, ఏఎస్ఐ కోలా నాగేశ్వరరావు బృందంతో కలిసి రహదారిపైకి వచ్చే ప్రతి వాహనాన్ని ఆపి పత్రాల ధృవీకరణ జరిపారు. బైక్‌లు, ఆటోలు, స్కూల్ వాహనాలపై ప్రత్యేక దృష్టి పెట్టిన పోలీసులు రిజిస్ట్రేషన్ పత్రాలు, డ్రైవింగ్ లైసెన్సులు, ఇన్సూరెన్స్ ధృవీకరణలు, కాలుష్య నియంత్రణ సర్టిఫికెట్లు వంటి వివరాలను తనిఖీ చేశారు. హెల్మెట్ లేకుండా ప్రయాణించే యువత, పత్రాలు లేని వాహనదారులపై కఠిన చర్యలు తీసుకున్నారు. నియమాల ప్రకారం స్పాట్ చలాన్లు జారీ చేయగా, డ్రైవింగ్ లైసెన్సులు లేని డ్రైవర్లు వెంటనే జరిమానాలు చెల్లించారు. రవాణా నియమాలు పాటించని వాహనదారుల నిర్లక్ష్యం రహదారులపై ప్రమాదాల అవకాశాన్ని మరింత పెంచుతుందని ఆమె హెచ్చరించారు.ఈ సందర్భంగా ఎస్ఐ ఆదిలక్ష్మి మాట్లాడుతూ "వాహనాకు పత్రాలు లేకుండా ప్రయాణించడం కేవలం చట్టవిరుద్ధం మాత్రమే కాదు, ప్రాణాపాయానికి దారితీసే నిర్లక్ష్యం కూడా. మొదటిసారి పత్రాలు లేని వారికి హెచ్చరిక ఇస్తాం. రెండోసారి తప్పనిసరి జరిమానా విధిస్తాం. మూడోసారి కూడా అదే చేయబడితే, వాహనాన్ని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్‌కు హ్యాండ్ ఓవర్ చేస్తాం. ప్రజల భద్రత కోసం ఈ చర్యలు తప్పనిసరి" అని స్పష్టం చేశారు. ట్రాఫిక్ క్రమశిక్షణ పాటించడం ప్రతి వాహనదారుడి బాధ్యత అని ఆమె గుర్తుచేస్తూ, రహదారులపై సురక్షిత ప్రయాణం కోసం పత్రాలు తప్పనిసరిగా వెంట ఉంచుకోవాలని వాహనదారులకు సూచించారు.

# మనస్థాపంతో రైతు ఆత్మహత్య



**సింహాద్రిపురం క్రైమ్- సూర్య వాస్తవం, డిసెంబర్ 5:** సింహాద్రిపురం మండలం బలపనూరు గ్రామంలో శుక్రవారం ఓ వేప చెట్టుకు ఉరి వేసుకుని రైతు నాగేశ్వర రెడ్డి (63) ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యుల కథనం మేరకు.. తన రెండు ఎకరాల పొలంలో పంటలు పండక అప్పులు చేశాడు. వాటికి వడ్డీలు అధికం కావడంతోపాటు తన భార్య అనారోగ్యంతో బెంగళూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. దీంతో మనస్థాపం చెందిన నాగేశ్వర రెడ్డి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉందని స్థానికులు తెలిపారు.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 ( ASSOCIATE EDITOR -N.ARIF ALI )